

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 112 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 21-04-2026 | పేజీలు :12 | వెల :03/-


## తిలక్ సెంచరీతో కుదేలైన గుజరాత్



## జగన్‌వి క్రిమినల్ రాజకీయాలు -మంత్రి నిమ్మల ధ్వజం



అమరావతి, ఏప్రిల్ 20: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాము తన గుడ్లను తానే తిన్నట్లుగా జగన్ వ్యవహారం ఉందని విమర్శించారు. తన ధనదాహం, అధికారదాహానికి ఎవరు అడ్డొచ్చినా తల్లైనా, చెల్లైనా, బాబాయ్ అయినా ఎవరైనా ఒకటేనని ఎద్దేవా చేశారు. అమరావతి వేదికగా మీడియాతో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. జగన్ క్రిమినల్ రాజకీయాలు చేస్తున్నారనే విషయాన్ని.. వైసీపీ కార్యకర్తలు ఇప్పటికైనా ఆలోచించాలని అన్నారు.

## చంద్రబాబు జన్మదిన వేడుకలు



జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. విఠల్ నగర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గౌరు చరిత. టీడీపీ శ్రేణుల సంబరాలు. సోమవారం సీఎం పుట్టిన రోజును పురస్కరించుకుని టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన పలు సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గౌరు చరిత , నందికొట్కూరు టీడీపీ ఇనచార్జి గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా గౌరు చరిత మాట్లాడుతూ 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సీబీఎన నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. చంద్ర బాబు జన్మదినం రోజున నారా భువనేశ్వరి సహకారంతో కల్లూరు ఏస్టేట్‌లోని అన్నక్యాంటీనలో చేపట్టిన అల్పాహార పంపిణీలో గౌరు చరిత, నంద్యాల చెక్‌పోస్టులోని అన్న క్యాంటీనలో గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.


## ఇనామ్‌కు విముక్తి



గ్రామీణ ప్రాంతాల్లో సర్వీస ఇనామ్ భూములు కలిగిన రైతులకు ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. జమీందార్ల కింద కుల వృత్తుల చేసుకుంటూ వారి నుంచి పొందిన ఇనామ్ భూములు (సర్వీస్‌ల్యాండ్)పై చాలాకాలం నుంచి కొనసాగుతున్న నిషేధాజ్ఞలను ఎత్తివేస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిషేధం ఎత్తివేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు.

## పరిటాల రవీంద్రను మరువలేం

▶ఎమ్మెల్యే పరిటాల సునీతతో నటి జయప్రద



పరిటాల రవీంద్ర వంటి నాయకుడిని ఎప్పటికీ మరువలేమని సినీ నటి, మాజీ ఎంపీ జయప్రద రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో ప్రస్తావించారు. ఢిల్లీలో ఉన్న పరిటాల సునీత శుక్రవారం పలువురు ప్రముఖులను కలిశారు. పార్లమెంట్‌లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను ఇతర ప్రజాప్రతినిధులతోపాటు కలిశారు. రాజ్యసభ సభ్యులు తానా సతీష్, కేంద్ర మంత్రులు కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఎంపీలు పురందేశ్వరి, ఎంపీలు లావు కృష్ణదేవరాయలు, సీఎం రమేష్, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసరెడ్డి ఇతర ఎంపీలతో కలిసి లోక్‌సభ స్పీకర్‌ను కలిశారు. తర్వాత ఎయిర్‌పోర్టులో ఎమ్మెల్యే సునీతను, మాజీ ఎంపీ జయప్రద కలిశారు. ఆమెను చూడగానే కుశలప్రశ్నలు వేసి, పరిటాల రవిని గుర్తుచేసుకున్నారు.

## చంద్రబాబు ఒక సామూహిక శక్తి -బుద్దా వెంకన్న




▶ తెలుగు జాతి గర్వించదగ్గ, భారత దేశ రాజకీయాలలో సూపర్ స్టార్ చంద్రబాబు అని బుద్దా వెంకన్న కొనియాడారు.

▶భారత దేశంలో ఆయనకు ఉన్న క్రేజు ఏ నాయకులకు లేదన్నారు.


▶పడి లేచిన కెరటం లాగా నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యి మూడు సార్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చరిత్ర చంద్రబాబుకే దక్కిందన్నారు. ఆయన కావాలంటే ఇంత కంటే పెద్ద పదవులు ఎన్నో వచ్చి ఉండేవని తెలిపారు.

## చంద్రబాబుకు విషెస్–బండ్లన్న మార్క్ ట్వీట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటేనే కాదు.. బండ్లన్న కు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పేరు వినిపించినా పూనకాలు వచ్చేస్తాయి. ఆ విషయం ఇప్పటికే పలుమార్లు ఆయన నిరూపించారు. ఇటీవల సంకల్పయాత్ర పేరుతో చంద్రబాబుపై ఉన్న ఇష్టాన్ని, ప్రేమను మరోసారి బండ్ల గణేష్ చాటి చెప్పారు. ఇక చంద్రబాబు నాయుడు పుట్టినరోజు అని తెలిస్తే.. కామ్‌గా ఉంటారా? సోషల్ మీడియాలో తనదైన ట్వీట్స్‌తో చెలరేగిపోతున్నారు. ఎప్పుడూ లేని తన కొడుకును కూడా ఈసారి రంగంలోకి దింపారు. ఏపీ సీఎంకు తన కుమారుడు హితేష్ ప్రత్యేకంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన ట్వీట్‌ను కూడా ఆయన షేర్ చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు భార్య భువనేశ్వరి చేసిన ట్వీట్ కూడా ఆయన రీ పోస్ట్ చేస్తూ, ఆ పోస్ట్‌పై కూడా బండ్ల గణేష్ రియాక్ట్ అయ్యారు.

## ఏపీలో సీబీఎన్ పుట్టినరోజు వేడుకలు



▶ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. కేక్ కటింగ్, అన్నదానం, రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



## 'నా ఆప్తమిత్రుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు

▶సీఎం చంద్రబాబుకు ప్రధాని మోదీ పుట్టిన రోజు శుభాకాంక్షలు చెప్పారు. 'నా ఆప్తమిత్రుడు చంద్రబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ పురోగతిలో ముందంజలో ఉంది. చంద్రబాబుకు సంపూర్ణ ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు. ప్రధాని మోదీ తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. మీ నాయకత్వంలో ఏపీ వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. వికసిత భారత్ లక్ష్యంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు: అన్న క్యాంటీన్‌లో అల్పాహార పంపిణీ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. శ్రీమతి నారా భువనేశ్వరి పిలుపు మేరకు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లలో పేదలకు, ప్రజలకు ఉచిత అల్పాహార కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కల్లూరు ఎస్టేట్‌లోని అన్న క్యాంటీన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఈ కార్యక్రమానికి పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి, అనంతరం స్వయంగా టీడీపీ శ్రేణులకు మరియు ప్రజలకు అల్పాహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ: "రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించే దార్శనిక నేత చంద్రబాబు నాయుడు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాం. భువనేశ్వరి ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్ల ద్వారా పేదవాడి ఆకలి తీర్చడం అభినందనీయం." పాల్గొన్న ప్రముఖులు ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారితో పాటు స్థానిక టీడీపీ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని తమ ప్రియతమ నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కల్లూరు పరిసర ప్రాంతాల్లో పండుగ సందడి నెలకొంది.

## మాజీ ఎంపీపీ రాజవర్ధన్ రెడ్డి చిత్రపటానికి నివాళ్లు అర్పించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



దివంగత నేత మాజీ ఎంపీపీ రాజవర్ధన్ రెడ్డి కృషి మరియు ప్రోత్సాహం వలనే తాను ఈ రోజు ఎంపీ గా ఉన్నానని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు..రాజవర్ధన్ రెడ్డి 4వ వర్ధంతి సందర్బంగా నగరంలోని రాజవర్ధన్ రెడ్డి స్వగృహంలో ఆయన చిత్రపటానికి ఎంపీ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు...ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ ప్రయాణంలో రాజవర్ధన్ రెడ్డి అందించిన సహకారం మరువలేనిదన్నారు...ఇక రాజవర్ధన్ రెడ్డి పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివని ఎంపీ కొనియాడారు.

## గత వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటిన్లను రద్దు చేసి పేదల పొట్ట కొట్టింది.. ఎంపీ బస్తిపాటి నాగరాజు





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

గత వైసీపీ ప్రభుత్వం అన్నా క్యాంటిన్లను రద్దు చేసి పేద ప్రజల పొట్ట కొట్టిందని ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు.. సీ.ఎం చంద్రబాబు జన్మదినం సందర్బంగా నగరంలోని పాతబస్టాండ్ వద్ద ఉన్న అన్నా క్యాంటిన్ లో నిర్వహించిన ఉచిత అన్నదానం కార్యక్రమంలో కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తో కలిసి ఆయన పాల్గొన్నారు..ఈ సందర్భంగా ప్రజలకు స్వయంగా భోజనం వడ్డించిన ఎంపీ, అనంతరం వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను పరిశీలించారు...ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదినం సందర్బంగా ఆయన సతీమణి భువనేశ్వరి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 270 అన్నా క్యాంటిన్లలో ఉచిత అన్నదానాలకు 76 లక్షల రూపాయలు విరాళం అందించడం జరిగిందన్నారు... అన్నా క్యాంటీన్ల ద్వారా పేద ప్రజలకు, కూలీలకు, నిరుద్యోగులకు కేవలం 5 రూపాయలకే నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నామన్నారు...ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13వ వార్డు సచివాలయంలో పట్టపగలే కునుకుతిస్తున్న డేటా ఆపరేటర్



(మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో కార్యాలయంలో కునుకు తిస్తున్న డేటా ఆపరేటర్ )



( విలేకరిపై వాదోప వాదనలతో, బెదిరింపులకు గురి చేస్తున్న డేటా ఆపరేటర్ )



(13వ వార్డు సచివాలయం )

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక 13 వ వార్డు సచివాలయంలో పట్టపగులే డేటా ఆపరేటర్ కొనుక్కుతిస్తుంది. వివరాల్లోకి వెళితే శిల్పా సహకార్ బ్యాంకు ఎదురుగా ఉన్న టెక్కే నందు 13వ వార్డు సచివాలయము అధికారులు ఏర్పాటు చేశారు. 13వ వార్డు సచివాలయంలో డేటా ఆపరేటర్ భోజన అనంతరం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో టేబుల్ పైనే కునుకుతిస్తు కెమెరాకు చిక్కారు. ఒక బాధ్యత గల అధికారి మధ్యాహ్నం రెండు గంటల సమయంలోనే భోజనం అనంతరం కునుకు తీయడం ఏమిటి అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. సచివాలయములు తనిఖీ చేయవలసిన అధికారుల అలసత్వంతోనే సచివాలయాల కార్యాలయంలో సచివాలయ సిబ్బంది ఇష్టానుసారముగా రాకపోకలతో పాటు మధ్యాహ్నము రెండు గంటలకు భోజన అనంతరం సచివాలయాన్ని గెస్ట్ హౌస్ మాదిరి కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోని కునుకు తీస్తున్నట్లు విమర్శలున్నాయి గుప్పుమంటున్నాయి. ఏదేమైనా అధికారుల పర్యవేక్షణ లోపంతోనే సచివాలయాలు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చేసిన తప్పు కప్పిపుచ్చుకోవడానికి ఫోటో తీసిన విలేకరిపై వధోప వాదనలకు పాలు పడుతూ బెదిరింపులకు గురి చేశారు . జిల్లా అధికారులు స్పందించి సచివాలయాల సిబ్బందికి మధ్యాహ్న భోజన అనంతరం కునుకు తీయడానికి ప్రత్యేక రూములు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలనేమో ? అని వార్డు ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఏదేమైనా జిల్లా అధికారులు స్పందించి సచివాలయంలో డ్యూటీ సమయంలో నిర్లక్ష్యముగా వ్యవహరిస్తున్న సచివాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు, పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# దర్శనానికి వచ్చింది -శవమై కనిపించింది







**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 20:**

దైవ దర్శనానికి అని సుదూర ప్రాంతం నుండి ఓ మహిళ వచ్చింది. అంతలోనే అదృశ్యం అయిపోయి మరుసటి రోజు శవమై కనిపించిన సంఘటన బండి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి పూర్వాపరాలు ఈ విధంగా ఉన్నాయి. ప్రొద్దుటూరు తాలూకా ఖాదరాబాద్ గ్రామానికి చెందిన జింకల లక్ష్మీదేవి(62) ఆమెతోపాటు ఆమె కూతురు అరుణ, మనవరాలు శ్రీ విద్య తో కలిసి ఒక ఆటోలో ప్రొద్దుటూరు నుండి మండల పరిధిలో ఉన్న ఓంకార పుణ్యక్షేత్రానికి ఆదివారం దర్శనం నిమిత్తమై వచ్చారు. గతంలో మూడుసార్లు పుణ్యక్షేత్రానికి వచ్చి దర్శనం చేసుకొని వెళ్ళామని బంధువులు అంటున్నారు. ఈ కోవలోనే పుణ్యక్షేత్రంలో దర్శనం చేసుకున్న తర్వాత కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో భోజనం చేశారు. భోజనం చేసిన తర్వాత లక్ష్మీదేవి మినహాయించి ఆటోలో అరుణ లక్ష్మీదేవి కూర్చున్నారు. లక్ష్మీదేవి ఎంతకు రాకపోవడంతో చూసి రమ్మని అరుణ శ్రీవిద్యను పంపడం జరిగింది. శ్రీవిద్య అక్కడికి వెళ్లి చూసేసరికి లక్ష్మీదేవి కనిపించలేదు. వెంటనే అందరూ కలిసి దేవాలయ పరిసర ప్రాంతాలంతా గాలించారు. అయినప్పటికీ ఆమె ఆచూకీ కాన రాలేదు. ఓంకారం బ్రిడ్జి వద్ద లక్ష్మీదేవి తిరుగుతూ ఉండగా, అక్కడే ఉన్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హైమావతి ఈ విషయాన్ని గుర్తించింది. ఎక్కడికి వెళ్లాలమ్మ అని ప్రశ్నించిన మేరకు ఓంకారం వైపు వెళ్లాలని లక్ష్మీదేవి చెప్పింది. ఓంకారం లోపలే ఉంది దారి వెంటే వెళ్ళమని హైమావతి సూచించారు. గుడి ప్రాంతాలలో లక్ష్మీదేవి కనపడకపోవడంతో ఆమె బంధువులు ఆటోవేసుకుని సోమయాజుల పల్లె పరిసరాలలో కూడా గాలింపు చర్యలు చేపట్టారు. తిరిగి మరల ఓంకారం వైపు వెళ్లి మరోసారి గాలింపు చర్యలు చేపట్టారు. అప్పటికి కూడా లక్ష్మీదేవి ఆచూకీ తెలియ రాలేదు. ఈ విషయం పోలీసులకు సమాచారం అందడంతో ఆది వారం సాయంత్రం ఎస్ఐ జగన్మోహన్ తమ సిబ్బందితో ఓంకార పుణ్యక్షేతానికి చేరుకొని లక్ష్మీదేవి ఆచూకీ కొరకు పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. లక్ష్మీదేవి ఆచూకీ కానరాకపోవడంతో ఆదివారం రాత్రి ఆమె బంధువులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. డ్రోన్ సాయంతో కూడా పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. లక్ష్మీదేవి అదృశ్యమైన సంఘటన తెలిసిన వెంటనే ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝా, సెక్షన్ ఆఫీసర్లు నాగరాజు, ప్రొటెక్షన్ వాచర్లు సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి నుండి సోమవారం తెల్లవారుజాము వరకు అటవీ ప్రాంతమంతా జల్లెడ పట్టారు. రాత్రిపూట లక్ష్మీదేవి క్రూర జంతువుల దాడికి గురి అయ్యిందేమో అన్న అనుమానంతో అటవీ సిబ్బంది అటవీ ప్రాంతమంతా గాలించారు. తిరిగి సోమవారం ఉదయం కూడా అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలకు సిబ్బందిని పురమాయించే సమయంలో లక్ష్మీదేవి మృతి చెందింది అన్న సమాచారం వెలుగు చూసింది. తెలుగు గంగ బ్రిడ్జి నుండి మహానందికి వెళ్లే రస్తాలో కిలోమీటర్ దూరంలో మృతి చెంది పడి ఉన్న లక్ష్మీదేవిని పోలీసులు గుర్తించారు. మిట్ట మధ్యాహ్నం ఓంకారం పుణ్యక్షేత్రం నుండి రెండు కిలోమీటర్ల దూరం వరకు ఆమె ఎందుకు రావాల్సి వచ్చింది అనే అనుమానం కూడా పలువురిలో తలెత్తింది. మిట్ట మధ్యాహ్నం ఆమె నడుచుకుంటూ రావడంతో ఎండ వేడిమికి తాళలేక స్పృహ తప్పి పడిపోయి ఉంటుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. అదీ కాక లక్ష్మీదేవి బ్లడ్ ప్రెషర్ షుగర్ వ్యాధులు కూడా ఉన్నాయని, ఆ కారణంగానే జబ్బులు వికటించి స్పృహ తప్పి పడి పోయి మృతి చెంది ఉంటుందని పలువురు భావిస్తున్నారు. ఈ సంఘటన తెలిసిన వెంటనే నంద్యాల రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై జగన్మోహన్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దైవ దర్శనానికి వచ్చి ఓ మహిళ మృతి చెందడం ఇదే ప్రథమమని చెప్పవచ్చు. లక్ష్మీదేవి ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమించిన అటవీ అధికారుల ఫలితానికి ప్రయోజనం లేకుండా పోయింది.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ పుట్టిన రోజు వేడుకలు





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ ఆదేశాల మేరకు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ముందుగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన పుట్టిన రోజు సందర్భంగా వికాలాగులకు,వృద్దులకు పాలు,పండ్లు,బ్రెడ్లు వంటివి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తాటికొండ మహేష్ బాబు, హిమామ్ హుస్సేన్,వడ్డేనాగేంద్ర,కుమ్మరి కోటీశ్వరుదు,కల్కి రాఘవేంద్ర,తలారి మల్లయ్య, డ్రైవర్ రమణ, తలారి జగన్ కుమారు,ఖాజ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో ఘనంగా సీ.ఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

...కేక్ కట్ చేసి సీ.ఎం కి విషెస్ తెలిపిన ఎంపీ నాగరాజు



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసిన ఎంపీ నాగరాజు, సీ.ఎం కి బర్త్ డే విషెస్ తెలిపారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి శాశ్వత చట్టబద్ధత కల్పించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కీలకమైన మరియు చారిత్రాత్మకమైన చొరవ చూపారని, రాజధాని మార్పునకు సంబంధించి భవిష్యత్తులో ఎలాంటి అనిశ్చితి లేకుండా ఉండటానికి ఆయన జాతీయ స్థాయిలో పటిష్టమైన చర్యలు తీసుకున్నారన్నారు.. ఇక గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్న ఎంపీ, చంద్రబాబు సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆయన ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, దిశ కమిటీ సభ్యులు దేవశంకర్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బసవేశ్వరుల ఆలోచనలు ఆచరణలో పెట్టాలి




సౌభ్రాతృత్వం, సమానత్వం కోసం బసవేశ్వరుల బోధనలు.

కలెక్టరేట్‌లో బసవేశ్వరుల 893వ జయంతి వేడుకలు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

బసవేశ్వరుల ఆలోచనలను ఆచరణలో అమలు చేసి సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను కాపాడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో నిర్వహించిన మహాత్మా బసవేశ్వరుల 893వ జయంతి వేడుకల సందర్భంగా, ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహాత్మా బసవేశ్వరుల 893వ జయంతి వేడుకులు జరుపుకుంటున్నామన్నారు. బసవన్నగా ప్రసిద్ధి చెందిన బసవేశ్వరులు 12వ శతాబ్దానికి చెందిన మహనీయ సామాజిక సంస్కర్త, తాత్వికుడు, సమానత్వ వాదిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారన్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జన్మించిన బసవేశ్వరులు కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ, స్త్రీ పురుష సమానత్వాన్ని ప్రోత్సహించారని కలెక్టర్ తెలిపారు. సమాజంలో సమాన హక్కులు, న్యాయం, ధర్మం స్థాపన కోసం ఆయన చేసిన కృషి అపారమైందన్నారు. తన సాహిత్య కవిత్వం ద్వారా సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్నతమైన ఆలోచనలను వ్యాప్తి చేశారని ఆమె తెలిపారు. బసవేశ్వరులు స్థాపించిన లింగాయత సంప్రదాయం నేటికీ విశేషంగా అనుసరించబడుతోందన్నారు. కర్ణాటకలోని బీజాపూర్ ప్రాంతం నుంచి భక్తులు శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనార్థం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన పాల్కురికి సోమనాథుడు, బసవేశ్వరుల చరిత్రను "బసవ పురాణం" ద్వారా ప్రజల్లో విస్తృతంగా పరిచయం చేశారన్నారు. ద్విపద ఛందస్సులో రచనలు చేసిన ఈయన ప్రజాకవిగా పేరుపొందారన్నారు. అదేవిధంగా "మల్లికార్జున పండితారాధ్య చరిత్ర" వంటి గ్రంథాలను రచించి ఆధ్యాత్మిక, సాహిత్య రంగాలకు సేవలందించారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాము నాయక్, జిల్లా టూరిజం అధికారి కె విజయలక్ష్మి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సుదర్శన్ సర్జికల్ క్యాన్సర్ కేర్ క్లినిక్ ప్రారంభోత్సవం



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

క్లినిక్ ఏర్పాటు చేసిన ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ వై. నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ డాక్టర్ సుస్మిత. క్లినిక్ ప్రారంభించిన ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు డాక్టర్ రవి కృష్ణ. నంద్యాల ఉదయానంద మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి క్యాన్సర్ విభాగంలో క్యాన్సర్ శస్త్ర చికిత్సా నిపుణులుగా పనిచేస్తున్న ప్రముఖ క్యాన్సర్ సర్జన్ డాక్టర్ వై నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సుస్మిత లు , పట్టణ ప్రజలకు ఓపిడి సేవలు అందించాలని ఉద్దేశంతో పద్మావతి నగర్ మెయిన్ రోడ్డు లో మున్సిపల్ ఆఫీసు సమీపంలో, ఎమ్మెస్సార్ ఆసుపత్రి పక్కన సోమవారం "సుదర్శన్ సర్జికల్, క్యాన్సర్ కేర్ క్లినిక్ " ను ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు గా, లాప్రోస్కోపిక్ సర్జన్ గా పనిచేస్తున్న డాక్టర్ వై. నాగ సుదర్శన్ రెడ్డి, క్యాన్సర్ మెడికల్ స్పెషలిస్ట్ గా పని చేస్తున్న డాక్టర్ సుష్మిత నంద్యాల ప్రజలకు పట్టణంలోనే అందుబాటులో సేవలు అందించాలనే ఉద్దేశంతో క్లినిక్ ప్రారంభించడం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. క్లినిక్ లో ప్రాథమిక దశలో క్యాన్సర్ లక్షణాలు గమనించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తద్వారా ఉదయానంద క్యాన్సర్ ఆసుపత్రిలో వారికి అవసరమైన క్యాన్సర్ చికిత్సలు అందించడానికి ఈ క్లినిక్ దోహద పడుతుందన్నారు. డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే,శస్త్ర చికిత్సల ద్వారా, రేడియేషన్ థెరపీ, మెడికల్ థెరపీ చికిత్సలు ఏది అవసరమైతే అది అందివ్వడం ద్వారా క్యాన్సర్ బారి నుండి తప్పించుకోవడానికి ఆస్కారం ఉంటుందన్నారు. క్యాన్సర్ చికిత్సలు రాష్ట్ర ప్రభుత్వ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవలో పేదలకు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉదయానందా ఆసుపత్రి డైరెక్టర్ లు పరమేశ్వర రెడ్డి, రామకృష్ణారెడ్డి,నంద్యాల వైద్యులు పాల్గొని డాక్టర్ నాగ సుదర్శన రెడ్డి డాక్టర్ సుష్మితులను అభినందించారు.

# నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా జన్మదిన వేడుకలు




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి ఉత్సాహంగా జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ... సంక్షోభంలో కూడా అవకాశాలు సృష్టించుకోవడం అంటే ఏమిటో చూపించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని అన్నారు. ఆయన ముందుచూపుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ నిర్మాణం చేసి అభివృద్ధికి కొత్త దిశ చూపించారని పేర్కొన్నారు. గత పాలకుల విధానాల వల్ల రాష్ట్రం ఎదుర్కొన్న సమస్యలను ప్రస్తావిస్తూ, నేడు ఆంధ్రప్రదేశ్‌కు ఏకైక రాజధాని అమరావతి అని భారత ప్రభుత్వం ద్వారా చట్టబద్ధత కల్పించిన నాయకుడు చంద్రబాబు నాయుడు గారేనని తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడం, పరిశ్రమలను తీసుకురావడం తద్వారా రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించడం ద్వారా అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్న దూరదృష్టి కలిగిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. రాష్ట్ర ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాన్ని పాలిస్తూ ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్న రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలకు ఎక్కడ లోటురాకుండా అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కేక్ కటింగ్ చేసి, ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## జగన్నాథ గట్టుపై అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్‌కు విన్నపం



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరాన్ని మెగా సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, జగన్నాథ గట్టు ప్రాంతాన్ని ఒక ఆధునిక అమ్యూజ్‌మెంట్ పార్క్‌గా అభివృద్ధి చేయాలని న్యూ కర్నూలు జిల్లా డెవలప్‌మెంట్ సొసైటీ (చీఖణఖూ) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సొసైటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ డాక్టర్ అట్టాడ సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. పర్యాటక రంగానికి ఊతం: జగన్నాథ గట్టు ప్రాంతం తన సహజ సిద్ధమైన ప్రకృతి సౌందర్యం మరియు ఆధ్యాత్మిక ప్రాముఖ్యతతో పర్యాటక కేంద్రంగా ఎదిగేందుకు ఎంతో అనువైనదని సొసైటీ పేర్కొంది. ఇక్కడ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేయడం వల్ల కర్నూలు జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఒక ప్రధాన వినోద కేంద్రం అందుబాటులోకి వస్తుందని వారు తెలిపారు. ప్రతిపాదనలోని ముఖ్యాంశాలు: ఆర్థికాభివృద్ధి: ఈ ప్రాజెక్ట్ ద్వారా పర్యాటకం పెరగడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, తద్వారా జిల్లా ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. అధునాతన సౌకర్యాలు: పర్యావరణ హితమైన రైడ్లు, వాటర్ అట్రాక్షన్స్, పిల్లల ఆట స్థలాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాల కోసం ప్రత్యేక జోన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. కనెక్టివిటీ: జాతీయ రహదారులు చీ఼ 44 మరియు చీ఼ 49 ల సమీపంలో కర్నూలు ఉండటం వల్ల పొరుగు రాష్ట్రాల పర్యాటకులను కూడా ఆకర్షించే అవకాశం ఉందని తెలిపారు. ూూూ మోడ్: నాణ్యమైన మౌలిక సదుపాయాల కోసం ఈ ప్రాజెక్టును ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యం (ూూూ) ద్వారా చేపట్టాలని కోరారు. వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి సారించాలి: రాష్ట్రంలో కేవలం అమరావతి, తిరుపతి, విశాఖపట్నం వంటి నగరాలకే ప్రాధాన్యత ఇవ్వకుండా, రాయలసీమలో వెనుకబడిన కర్నూలు జిల్లా అభివృద్ధిపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా సొసైటీ గుర్తు చేసింది. పూర్వపు రాజధాని అయిన కర్నూలును నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే ఈ ప్రాజెక్టుపై సాధ్యాసాధ్యాల అధ్యయనం (ఖీముంఅఎఅశ్రీఙఎ ూబఎఎ) ప్రారంభించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో న్యూ కర్నూలు జిల్లా డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ కె. తిరుపాల్ రెడ్డి మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

**ప్రజలకు కలుషిత నీరు సరఫరా చేసి ప్రాణాలతో ప్రజల చెలగాటం.**

**నీటిని శుద్ధి చేయకుండా సరఫరా చేస్తున్న మున్సిపల్ అధికారులు.**





ఆదోని (పల్లె వెలుగు) :

మున్సిపల్ కమీషనర్ నయీం పైన వెంటనే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ డిమాండ్.పట్టణములో మంచినీటి సరఫరా నిర్లక్ష్యంగా చేస్తు కెనాల్ నుండి పంపింగ్ చేసిన నీటిని శు ద్ధి చేయకుండా పట్టణ ప్రజలకు నీటి సరఫరా చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న కమీషనర్ నయీం పైన పైన వెంటనే సబ్ కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు వెల్లాల మధుసూధనశర్మ డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వాధినేత చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రప్రజలకు తాగునీరు సాగునీరు, సంక్షేమ పాలన అందించడం కోసం నిరంతరం కష్టపడి చేస్తున్నారని అలాగే ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పివి పార్థసారథి ఎప్పటికప్పుడు తాగునీరు, శానిటేషన్, పట్టణ వీధి దీపాలు,పట్టణ అభివృద్ధి పనుల విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు అధికారులకు, సలహాలు సూచనలు ఇస్తున్నప్పటికీ, కొంతమంది పై స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపాలవల్లనే ఇటువంటి తప్పులు పదేపదే జరుగుతున్నాయని మధుసూదన శర్మ మండిపడ్డారు.

## పేదల ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లు



(పల్లె వెలుగు ) : పాడేరు

టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం పాడేరులోని అన్న క్యాంటీన్‌లో ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలను ఉచితంగా అందజేశారు.అరకులోయ అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న దొన్నుదొర, శివరామకృష్ణ, తదితరులు సీఎం చంద్రబాబు జన్మదినోత్సవం సందర్భంగా పాడేరు, అరకులోయ క్యాంటీన్లలో ఉచితంగా భోజనాలు.

# ఘనంగా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు















**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించబడినాయి.**

ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని నియోజకవర్గంలో ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, పెద్ద శక్తి గుడి అంబా భవాని గుడిలో ప్రత్యేక పూజలు మరియు టూ టౌన్ పక్కన ఉన్న ఆంజనేయస్వామి గుడిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పైన ప్రత్యేక పూజలు చేయించిన తర్వాత ఆదోని పట్టణంలోని మూడు అన్న క్యాంటీన్ల వద్ద ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడినవి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి ప్రజలకు ఉచిత భోజన వసతి కల్పించడం జరిగింది.ఎన్టీఆర్ విగ్రహం సమీపంలోని అన్న క్యాంటీన్ వద్ద టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, రంగస్వామి నాయుడు, జిందే శంకర్, రామస్వామి మరియు శ్రీనివాస్ భవన్ సమీపంలోని అన్న క్యాంటీన్ వద్ద యువ నాయకులు రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, యువ నాయకులు భూపాల్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, టౌన్ అధ్యక్షులు తిమ్మప్ప, మండల అధ్యక్షులు శివప్ప, కార్యక్రమంలో పాల్గొన్నారు. పోస్ట్ ఆఫీస్ సమీపంలోని అన్న క్యాంటీన్ వద్ద సిద్ధార్థ నాయుడు, శ్రీకాంత్ రెడ్డి, ఉమ్మి సలీం, ప్రణీత్ కుమార్, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు తో ప్రజలతో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా అన్నా క్యాంటీన్ దగ్గర కేక్ కట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించబడినాయి.ఈ సందర్భంగా భువనేశ్వర్ అమ్మగారు అన్న క్యాంటీన్‌కు రూ.76 లక్షల విరాళం అందజేయడం జరిగింది. అలాగే ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లలో ప్రజలకు ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతోంది. ఆదోని పట్టణంలోని మూడు అన్న క్యాంటీన్ల వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న మీ నాయకత్వం చిరస్మరణీయం. మీరు ఆయురారోగ్యాలతో, ఆనందంతో, విజయాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు.

# రైతు గోస తీరబోతోంది: మంత్రి లోకేష్ హామీతో చిగురించిన ఆశలు

పల్లె వెలుగు అమరావతి.



నేషనల్ హైవే 167కె అలైన్‌మెంట్ మార్పు వల్ల నష్టపోతున్న రైతుల సమస్య త్వరలోనే కొలిక్కి రానుంది. రైతునగరం రైతు నాయకుడు శంకర్ రావు అమరావతిలో ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ***మంత్రి లోకేష్ సానుకూల స్పందన:*** రైతుల ఇబ్బందులను ఓపికగా విన్న మంత్రి లోకేష్ వెంటనే స్పందించారు. "రైతులకు అన్యాయం జరగనివ్వం అని తెలిపారు. సామాన్య రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే అలైన్‌మెంట్‌పై సంబంధిత అధికారులతో చర్చిస్తాను," అని హామీ ఇచ్చారు. నిబంధనల ప్రకారం రైతులకు సానుకూల పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ***భూమా బ్రహ్మానంద రెడ్డి గారి మద్దతు*** ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి ఈ అంశంపై రైతులకు అండగా ఉండి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మంత్రి హామీతో అలైన్‌మెంట్ మార్పుపై రైతుల్లో నమ్మకం పెరిగింది.

# అంగనవాడి వర్కర్సకు (సెన్సెస్) జనాభా కులగన, బిఎల్ఓ డ్యూటీ నుంచి మినహాయించండి

**అధికారులకు సిఐటియు నాయకులు డిమాండ్.**

ఆదోని (పల్లె వెలుగు):





ఈరోజు ఆదోని పట్టణంలోని అంగనవాడి ప్రాజెక్ట్ వర్కర్స్ పట్టణంలో అధికారులు సెన్సెస్ జనాభా కుల గణన చేయాలని అధికారులు చెప్తున్నారని ఈ పనిని అంగన్వాడి వర్కర్స్ చేయలేమని అన్నారు. ఇప్పటికే అంగన్వాడీలకు వివిధ పనులు అధికంగా ఉన్నాయని ఇప్పటికే పని భారం ఎక్కువైందని చిన్న పిల్లల్ని. బాలింతలను చూసుకోవడానికి సరిపోతుందని అదనంగా ప్రభుత్వం పని అయినా జనాభా లెక్కలను మేము చేయలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇచ్చినటువంటి ఫోన్లో ఈ యాప్ లో రాదని కావున మాకు ఈ పనిని మినహాయించాలని సిఐటియుగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటమ్మ. పట్టణ కార్యదర్శి తిప్పన్న, లక్ష్మన్న మీరు మాట్లాడుతూ, ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ స్కూలు బాలింతలకు చూసుకోవడానికి అప్పగించిందని. అన్నారు. అధికారులు సెన్సెస్, బిఎల్ఓ డ్యూటీలు చేయలని ఒత్తిడి తెస్తున్నారని కావున ఈ డ్యూటీల నుంచి మినహాయించాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేయడం ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ నాయకులు సరోజ పద్మ లక్ష్మీదేవి రేణుక, లలిత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లో ఫేస్ యాప్ ను రద్దు చేయాలి




**పాత ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా**

**ఆదోని (పల్లె వెలుగు):**

మండలం లో అడిగన అందరికీ పనులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న,మండల కార్యదర్శి రామాంజనేయులు విమర్శించారు. ఈ రోజు ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తక్షణమే ఫేస్ యాప్ ను రద్దు చేయాలని,అడిగిన అందరికీ పనులు కల్పించాలని,పని చేసిన వారం రోజుల లోపు వేతనాలు చెల్లించాలని, పనుల దగ్గర నీళ్ళు, నీడ,వసతులు కల్పించాలని, డిమాండ్ చేశారు. అనంతరం ఎంపిడిఓ నాగరాజు స్వామి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఉచ్చిరప్ప, సిఐటియు మండల అధ్యక్షులు రామాంజినేయులు, మండల నాయకులు పాండురంగ రైతు సంఘం మండల నాయకులు భాష, హనుమంత్ రెడ్డి, సిఐటియు నాయకులు అనిఫ్ భాష, కర్ణ వివిధ గ్రామాల వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి రూపశిల్పి చంద్రబాబు




**టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుడిసె అది కృష్ణమ్మ ఆదేశాల మేరకు జిల్లా టీడీపీ క్యాంపు ఆఫీస్ నందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేయడం జరిగింది మరియు కార్యకర్తలు నాయకులు ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం, అపారమైన దూరదృష్టి సీఎం చంద్రబాబు ప్రత్యేకత అని టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు ప్రశంసించారు. అభివృద్ధి పట్ల ఆత్మ విశ్వాసంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడు ఆయన అని అభివర్ణించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా అండగా నిలిచే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబు సొంతమన్నారు. రాజధాని అమరావతి రూపశిల్పిగా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు అని వివరించారు. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా ఆయన నిలుస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతోపాటు దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నము అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు గుడిసె రామలింగప్ప టీడీపీ సీనియర్ నాయకులు నాగరాజు కర్నూలు జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు గుడిసె రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు వడ్డేమాన్ గోపాల్ మురళి కాపాటి మాధవ చంద్ర ఆదోని మార్కెట్లో మాజీ డైరెక్టర్ చంద్ర మాజీ కౌన్సిలర్ మారుతీ మహాదేవ భారత్ వీరేష్ రాఘవ రెడీ నరహీంహ కొండాపురం శ్రీనివాస్ నర్సప్ప ఈరన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లోజనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి




**బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు**

**ఆదోని ( పల్లె వెలుగు ) :**

ఈరోజు ఉదయము హోటల్ బీమాస్ రిసెప్షన్ హాల్ నందు ఆదోని డివిజన్ బీ.సీ. ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరి నాయుడు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం నందు బీ.సీ. నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెనుకబడిన కులాల సంఖ్య దాదాపు 139 కులాల మేరకు ఉన్నాయి. రాష్ట్ర జనాభాలో దాదాపు 50 నుంచి 60 శాతం వరకు బీ.సీ.లు ఉన్నారు. వర్గీకరణలో భాగంగా సామాజిక న్యాయం కావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం విషయంలో బీ.సీ.లకు కేటాయించిన స్థానాల్లో ఇప్పటివరకు కేవలం ఎనిమిది నుండి పది కులాల వారు మాత్రమే, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, జడ్పిటిసి చైర్మన్,మరియు మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ పదవులను అనుభవిస్తున్నారు. రాజ్యాంగం యొక్క మౌలిక సూత్రము అన్ని వర్గాల కులాల వారికి సమాన అవకాశాలు సమానంగా చూడడమే. కాబట్టి పైన తెలుపబడినటువంటి లక్ష్యం నెరవేరాలంటే విద్య ఉద్యోగ అవకాశాలలో వర్గీకరణ చేసినట్లుగా స్థానిక సంస్థలలో కూడా అన్ని కులాల కు ప్రాతినిధ్యం కల్పించ డానికి బీ.సీ.కులాల వర్గీకరణ చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అమలు పరచాల్సిందిగా డిమాండ్ చేయడమైనది. ఆంధ్రప్రదేశ్ లో బీ.సీ.ల జనాభా 50 నుంచి 60 శాతం ఉన్నది కాబట్టి స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల కోటగా అమలుపరచాల్సిందిగా మా విన్నపము. స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వము ఖర్చు చేసే వ్యయంలో 20 శాతం నిధులు స్థానిక సంస్థలకు కేటాయించి వ్యయం చేసే అధికారాలు బాధ్యతలు అప్పగించాల్సిందిగా మా మనవి. ఈ సమావేశంలో ఆదోని తాలూకా అధ్యక్షులు మరియాని చెన్న బసప్ప, మరియు ఆదోని డివిజన్ వైస్ ప్రెసిడెంట్ కత్తి హనుమంతరావు, డివిజన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పి షేక్ శావలి, పట్టణ జాయింట్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ, పగడాల కోదండ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గృహప్రవేశం ప్రారంభోత్సవం

**ఎమ్మెల్యే వై ,బాలనాగిరెడ్డి**






**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 20**

కర్నూలు జిల్లా మంత్రాలయం మండల కేంద్రంలోని హెచ్ పీ పెట్రోలు బంక్ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ బసవ రెసిడెన్సీ,రాఘవేంద్ర నగర్ లో బీసి. గౌడ్(బసవరాజు గౌడ్) గృహ ప్రవేశం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి , భీమ్ రెడ్డి, సర్పంచ్ భీమన్న కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా కలెక్టర్ కి వినతి

**ఎమ్మిగనూరు టు మంత్రాలయం**

**నేషనల్ హైవే 67 పై యాక్సిడెంట్లను అరికట్టాలని**

**ఆటో డ్రైవర్ల పై బుల్లోరాలపై నిఘా ఉంచాలని**

**ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు**

**గుండు పోగుల నేపాల్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 20**



కర్నూలు జిల్లా మంత్రాలయం మండల పరిధిలో గల చిలకలడోన గ్రామ సమీపంలో ఏప్రిల్ 16 వ తేదీన మంత్రాలయం కు దర్శనానికి వెళు తున్న అశోక్ లైలాండ్ వాహనం అటుగా ఎదురుగా వస్తున్న సిమెంట్ లోడ్ ట్యాంకర్ వాహనంను వేగంగా గుద్దడం తో అక్కడిక్కడే ఐదు మంది చనిపోవడం జరిగింది. మిగతా వారిని 108 అంబులెన్స్ ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా ముగ్గురు చనిపోవడం జరిగింది. మిగతా వారినీ మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్ళడం జరిగింది. చికిత్స పొందుతూ ఒకరు మరణించడం జరిగింది. ఈ సందర్భంగా లిఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ మాట్లాడుతూ చిలకలడోన గ్రామ సమీపంలో టర్నింగ్లో నేషనల్ హైవే రూల్స్ ప్రకారం టర్నింగ్స్ దగ్గర, మరియు ఎక్కువగా యాక్సిడెంట్ జరిగే స్థలం లేదా రోడ్డుపైన ఏలాంటి సిగ్నల్స్ గాని రేడియం స్టిక్కర్స్ గాని చిన్నవి స్పీడ్ బ్రేకర్స్ గానీ ఎటువంటివి ఏర్పాటు చేయకపోవడంతో ఇలాంటి ప్రమాదాలు ఎన్నో జరుగుతున్నాయనీ అమాయకమైన ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని కనుక నేషనల్ హైవే వారు డబ్బు పైన వ్యామోహంతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు స్పందించి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేకపోతే ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

# బోయిన్చెరువుపల్లెలో ప్రారంభమైన భూముల రీ-సర్వే



**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలం, యన్.రాచర్ల రెవెన్యూ గ్రామ పరిధిలోని బోయిన్చెరువుపల్లె గ్రామంలో సోమవారం నుండి భూముల రీ-సర్వే కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది. నంద్యాల జిల్లా కలెక్టర్ ప్యాపిలి తహసీల్దార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. రెవెన్యూ అధికారులు మాట్లాడుతూ, రీ-సర్వే ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు రైతుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సర్వే బృందం ముందుగా సమాచారం అందించిన సమయానికి రైతులందరూ తమ భూముల వద్ద సిద్ధంగా ఉండాలని, అవసరమైన పత్రాలతో హాజరై సర్వే టీంకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు గ్రామ ప్రముఖులు వి ఆర్ఓలు వంశీ, కిరణ్ కుమార్, సర్వేయర్లు అన్వర్ భాషా, భూమిక గ్రామ రెవెన్యూ సహాయకులు, శ్రీరాములు, గాజుల కాంతారావు, డీలర్ క్రిష్ణయ్య, సురేంద్ర చౌదరి,శేఖర్, దామోదర్, వైకుంఠం వెంకట రమణ, ఆలా శేఖర్, శ్రీధర్ స్థానిక రైతులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
మంగళవారం 21-04-2026

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిన పార్టీ నేతలు



**పాణ్యం ఏప్రిల్ 20 పల్లె వెలుగు :**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76 వ జన్మదినం సందర్భంగా పాణ్యం వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో, స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏఎంసి వైస్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేయడం జరిగింది. మీరు మాట్లాడుతూ ప్రజల మనసుల్లో నిలిచిపోయే నాయకత్వం,అపారమైన దూరదృష్టి సీఎం చంద్రబాబు ప్రత్యేకత అని అభివృద్ధి పట్ల ఆత్మ విశ్వాసంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను సొంత కుటుంబ సభ్యులుగా భావించే నాయకుడు అని వారు అభివర్ణించారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా పెద్దన్నలా అండగా నిలిచే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబు సొంతమన్నారు. రాజధాని అమరావతి రూపశిల్పిగా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు అని వివరించారు. సాంకేతికత, పారదర్శకతతో అభివృద్ధికి మార్గదర్శకుడిగా ఆయన నిలుస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని అన్నారు. సీఎం చంద్రబాబు ఆయురారోగ్యాలతోపాటు దీర్ఘాయుష్షుతో జీవించాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నము అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ రహిమాన్, బీసీ సెల్ అధ్యక్షుడు కృష్ణ యాదవ్,డైరెక్టర్లు ఇప్పా సుధాకర్,టిడిపి మండల కన్వీనర్ జయరామిరెడ్డి, ఎంపీటీసీ రంగ రమేష్, రమణమూర్తి,రవి కుమార్,సుభాన్, మోహన్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ సెల్ మోనిటరింగ్ కమిటీ సభ్యుడు దానం ఇతర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పోరుమామిళ్లలో పెట్రోల్ కొరత తీవ్రం వాహన దారులకు ఇబ్బందులు





**పోరుమామిళ్ల ఏప్రిల్ 20 ( పల్లె వెలుగు)**

వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలో పెట్రోల్ కొరత రోజురోజుకు తీవ్రంగా మారుతోంది. రెండు రోజులుగా పెట్రోల్ బంకుల్లో సరఫరా సరిగా లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లాల్సిన వారు కూడా బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని ఎస్ఆర్ పెట్రోల్ పంపుల్లో ఆన్లైన్ సమస్య కారణంగా ఇంధన సరఫరా నిలిచిపోయినట్లు యాజమాన్యం చెబుతోంది. మరోవైపు హెచ్పీ పెట్రోల్ పంప్‌లో పూర్తిగా స్టాక్ లేకపోవడంతో వాహనదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. "ఇవాళ వస్తుందిడ రేపు వస్తుందిడ" అంటూ పంప్ యాజమాన్యం చెబుతున్నప్పటికీ, పరిస్థితిలో మాత్రం మార్పు కనిపించడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది అయితే ఇతర ప్రాంతాలకు వెళ్లి ఇంధనం తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కొరత ప్రభావం రవాణాపై కూడా పడుతోంది. పాల ఆటోలు, బైక్‌లు, కార్లు నడవకపోవడంతో విద్యార్థులు, . ఉద్యోగులు తమ గమ్యస్థానాలకు చేరుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. ఇంధన సరఫరా ఎప్పుడు సాధారణ స్థితికి వస్తుందో స్పష్టత లేకపోవడంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం: బిలకలగూడూరులో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం





**జొన్న రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

రైతన్నల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతని, ప్రతి గింజా కొనుగోలు చేసి రైతుకు అండగా ఉంటామని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, నంద్యాల టీడీపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గౌరు చరిత రెడ్డి అన్నారు. సోమవారం గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులు తాము పండించిన పంటను తక్కువ ధరకు దళారులకు అమ్ముకుని నష్టపోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రముఖుల సమక్షంలో.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. రైతులకు అందుతున్న సేవలను పర్యవేక్షించి, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. హాజరైన అధికారులు: కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మండల తహసీల్దార్, ఎంపిడిఓ, సచివాలయం ఉద్యోగులు మరియు కూటమి నాయకులు, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాల మేరకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అధికారులు ఈ సందర్భంగా రైతులకు అవగాహన కల్పించారు.

# చంద్రబాబు పుట్టింది ప్రజల కోసం, నాడు ఎగతాళి నేడు చరిత్ర సృష్టికర్త







**ఉపాధి కూలీలతో చంద్రబాబు జన్మదిన వేడుకలు.**

**రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

**ఆదోని (పల్లె వెలుగు):**

కోట్లాది తెలుగు యువతకు మార్గదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఈరోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను కర్నూలు జిల్లా ఆదోని మండలం పెద్ద హరివాడం పరిధిలో జి రామ్ జి ఉపాధి హామీ కూలీలతో జరుపుకున్నారు, చంద్రన్న పేదల పాలిట దేవుడు, చంద్రబాబు నాయుడు పుట్టిందే పేద ప్రజల భవిష్యత్తు ఉజ్వాల చేయడానికి, కలియుగ దేవుడు తిరుపతి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి లో దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రన్నకే దక్కుతుంది, అంతేకాదు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో మరియు టెక్నాలజీ కి రూప కల్పన తెచ్చిందే మన చంద్రన్న, 2014లో రాష్ట్ర ఉండిపోయిన తర్వాత దిక్కు తోచని పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్రం ఉండేది అలాంటి పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్రం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత రాజధానిగా అమరావతి అని పేరు పెట్టి రాజధాని నీ గుర్తించారు, ఈరోజు కేంద్రంలో కూడా ఆంధ్ర రాష్ట్రానికి అమరావతి రాజధాని అని గెజిట్ విడుదల చేసినారు, ఈ వయసులో ఆంధ్ర ప్రజల కోసం ఎంత కష్టపడి పని చేస్తున్నారు ప్రజలు అర్థం చేసుకోవాలా, అంతేకాదు వచ్చే 20 సంవత్సరములు ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ఒక ఉద్యోగం ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండేలా ప్రయత్నిస్తున్నారు, ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం మంచి జరుగుతుందంటే ఎంత కష్టమైన సాధించగల సత్తా మన చంద్రన్నకు మాత్రమే సాధ్యం, ఇలా చెప్పుకుంటూ పోతే జీవితమే సరిపోదు ఈరోజు జి రామ్ జి ఉపాధి హామీ కూలీలతో జన్మదిన వేడుకలను జరుగుకుంటున్నామంటే చంద్రన్న పేదల మీద ఎంత విశ్వాసనీయంగా నిబద్ధతతో పనిచేస్తున్నాడు అనేది ఇది ఒక నిదర్శనం, అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప హర్షం వ్యక్తం చేసినారు, ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉమ్మి సలీం మరియు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాల పి.యస్.సి&కె.వి.యస్.సి ప్రభుత్వ కళాశాలలో మాయమైన విద్యార్థిని విద్యార్థుల 15 మొబైల్ ఫోన్లు






**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని ప్రముఖ కళాశాలలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పి.యస్.సి&కె.వి.యస్.సి కళాశాల నందు డిగ్రీ రెండవ సంవత్సరం పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రాం(ఎగ్జామ్స్ సెంటర్)లో విద్యార్థుల మొబైల్ ఫోన్లు అనుమతి లేనందున అందరూ ఒకే కళాశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కావడంతో తమ15 మొబైల్ ఫోన్లు ఒక స్కూటీ డిక్కీలో పెట్టి మూడు గంటలు పరీక్షలు రాసి వచ్చి చూడగా 15 మొబైలు కనిపించకపోవడంతో విద్యార్థినిలు, విద్యార్థులు అవాక్కయ్యారు. విద్యార్థిని, విద్యార్థులు మొదట పరిక్ష కేంద్రంలో ఫిర్యాదు చేయగా కళాశాల నిర్వాహకులు మాకు ఎలాంటి సంబంధం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో నంద్యాల మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు విద్యార్థినీ, విద్యార్థులు ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన సిఐ ఫిర్యాదును స్వీకరించి తప్పనిసరిగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పియస్సి&కెవియస్సి కళాశాల (పరీక్షల కేంద్రంలో) సీసీ కెమెరాలు ఉండి కూడా మొబైల్ ఫోన్లు దొంగిలించడం ఆశ్చర్యానికి గురి చేసింది. విద్యార్థినీ, విద్యార్థులు తమ ఫోన్లో దొంగలించిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విద్యార్థిని, విద్యార్థులు మూడవ పట్టణ పోలీసులను కోరారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకల సందర్భంగా అన్నా క్యాంటీన్‌లో పేదలకు స్వయంగా అల్పాహారం వడ్డించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి





**పల్లె వెలుగు -డోన్**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం డోన్ పట్టణంలోని అన్నా క్యాంటీన్‌లో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, పేదలకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నా క్యాంటీన్‌కు వచ్చిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోట్ల స్వయంగా అల్పాహారాన్ని వడ్డించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించారని కొనియాడారు. "రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడం కోసం నిరంతరం శ్రమించే నాయకుడు చంద్రబాబు. ఆయన జన్మదినాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సాధారణ పౌరుడిలా పేదలతో కలిసి కూర్చుని భోజనం చేశారు. భోజనం చేస్తూనే అక్కడికి వచ్చిన ప్రజల సమస్యలను, వారి అవసరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందేలా చూస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్కసాగరం లక్ష్మి రెడ్డి,వలసల రామకృష్ణ,హరికిషన్,లక్ష్మి నారాయణ, శ్రీనివాసులు,అన్వర్ బాషా,స్థానిక పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

- ప్రజా ఫిర్యాదుల వేదికకు పోటెత్తిన బాధితులు.. 115 వినతులు స్వీకరణ
- వృద్ధుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకున్న ఎస్పీ
- సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల మోసాలు, భూ వివాదాలపై విచారణకు ఆదేశం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**





జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ స్పష్టం చేశారు. సోమవారం కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (గ్రాబఎశ్రీఅష +తీఅవఝుఅషవ =వఎతీవంయిశ్రీ రాఎర్వఎ) కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 115 మంది బాధితుల నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యల తీవ్రతను అడిగి తెలుసుకున్నారు. మచ్చుకు కొన్ని ఫిర్యాదులు: ఉద్యోగాల పేరిట భారీ మోసం: సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మించి తన వద్ద రూ. 10.30 లక్షలు వసూలు చేసి మోసం చేశారని రంగరాజు వీధికి చెందిన ప్రభావతి బాయి ఫిర్యాదు చేశారు. అలాగే, మరో బాధితుడు ఉదయ్ కుమార్ తన వద్ద రూ. 4.70 లక్షలు తీసుకొని శరత్ గౌడ్ అనే వ్యక్తి మోసం చేశాడని ఎస్పీ దృష్టికి తెచ్చారు. కారు ప్రమాదం - బాలుడి మృతి: పంచలింగాల వద్ద రోడ్డు ప్రమాదంలో తన 4 ఏళ్ల కుమారుడి మృతికి కారణమైన వాహనాన్ని గుర్తించి న్యాయం చేయాలని ఐజ మండలానికి చెందిన హరికృష్ణ విన్నవించారు. భూ ఆక్రమణలు: ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టా భూమిని ఇతరులు ఆక్రమిస్తున్నారని ఆలంకొండకు చెందిన మునెమ్మ, భూ వివాదంలో న్యాయం చేయాలని రామలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు. విద్యార్థుల విన్నపం: సంతోష్ నగర్‌కు చెందిన జయ సంగీత స్పందిస్తూ.. అబ్దుల్ కలాం స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించేలా చూడాలని కోరారు. కుటుంబ వేధింపులు: భార్య తరపు బంధువుల నుండి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని పాణ్యంకు చెందిన బాలనాయక్ ఫిర్యాదు చేశారు. మానవత్వం చాటుకున్న ఎస్పీ కార్యక్రమంలో ఎస్పీ విక్రాంత్ పాటిల్ తన మానవత్వాన్ని చాటుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న వృద్ధుల వద్దకు ఆయనే స్వయంగా వెళ్లి, వారి బాధలను ఓపికగా విన్నారు. బాధితులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వచ్చిన ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి విచారణ జరపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు శివ శంకర్, రామక్రిష్ణ, రామయ్య నాయుడు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలి: జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి





- ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతుల స్వీకరణ
- అర్జీలు పెండింగ్‌లో ఉంటే సహించేది లేదు: అధికారులకు హెచ్చరిక
- సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో ప్రజలు సంతృప్తి చెందాలి

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలను అధికారులు అత్యంత నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆమె స్వయంగా ప్రజల నుండి విన్నపాలను స్వీకరించారు. పెండింగ్‌పై కఠినంగా ఉండాలి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చే ప్రతి ఫిర్యాదుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏ ఒక్క అర్జీ కూడా పెండింగ్‌లో ఉండకూడదని, అధికారుల లాగిన్‌లోకి వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు. ముఖ్యంగా: స్పష్టమైన ఎండార్స్‌మెంట్లు: దరఖాస్తుదారులకు అందజేసే సమాధానాలు (ఎండార్స్‌మెంట్లు) అయోమయానికి గురిచేయకుండా, చాలా స్పష్టంగా ఉండాలి. రీ-ఓపెన్ అర్జీలు: గతంలో పరిష్కారం కాక మళ్లీ వచ్చిన (రీ-ఓపెన్) అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి, అవి మళ్లీ రాకుండా చర్యలు తీసుకోవాలి. ఫీడ్ బ్యాక్ ముఖ్యం: 1100 కాల్ సెంటర్ ద్వారా తీసుకునే సిటిజన్ ఫీడ్ బ్యాక్‌లో ప్రజలు తమ సమస్య పరిష్కారం పట్ల పూర్తి సంతృప్తి వ్యక్తం చేసేలా అధికారులు పనితీరు ఉండాలని స్పష్టం చేశారు. పర్యవేక్షణ ముమ్మరం అధికారుల లాగిన్‌లో 'ఎట్ టూ వ్యూ' లో ఏ ఒక్క అర్జీ కూడా పేరుకుపోకూడదని, కాలపరిమితిలోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మృగాల్లా వేటాడి చంపారు -నిందితులను ఉరితీయాల్సిందే

- నా భర్త ప్రాధేయ పడినా కనికరించలేదు: బాధితురాలు భారతి కన్నీటి పర్యంతం - పట్టపగలే రాళ్లతో కొట్టి, కాలు నరికి కిరాతక హత్య
- సీ. బెళగల్ మండలం కె. సింగవరంలో దారుణంపై గ్రామస్థుల ఆగ్రహం



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

"పదిమంది చూస్తుండగానే నా భర్తను మృగాల్లా వేటాడి చంపారు. చంపొద్దని కాళ్లు పట్టుకుని బ్రతిమిలాడినా కనికరం లేకుండా ప్రాణాలు తీశారు. ఇలాంటి కిరాతకులను చట్టం నుండి తప్పించుకోకుండా కఠినంగా శిక్షించాలి.. నిందితులను ఉరితీయాలి" అంటూ మృతుడు మల్లికార్జున భార్య భారతి ఆవేదనతో డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా సి. బెళగల్ మండలం కె. సింగవరం గ్రామంలో గత నెలలో జరిగిన మల్లికార్జున హత్యోదంతంపై బాధితురాలు సోమవారం మీడియా ముందు తన గోడు వెళ్లబోసుకున్నారు. క్షుణ్ణంగా పక్కా పథకం ప్రకారం.. గత మార్చి 28న జరిగిన ఈ ఘోరకలియం వివరాల్లోకి వెళితే.. మృతుడు మల్లికార్జునకు, అదే గ్రామానికి చెందిన సమీప బంధువు నాగన్నకు మధ్య గొడవ జరిగింది. మల్లికార్జున తల్లితో నాగన్న అసభ్యంగా ప్రవర్తించాడనే విషయమై మల్లికార్జున అతడిపై చేయి చేసుకున్నాడు. ఈ కక్షను మనసులో పెట్టుకున్న నాగన్న, అతని కుమారులు సుంకన్న, చిన్న సుంకన్నలతో పాటు సుధాకర్, నారాయణ, ఈరన్న, సురేష్‌లు పక్కా స్కెచ్ వేశారు. పథకం ప్రకారం మల్లికార్జునను బయటకు పిలిపించి మద్యం తాపించి, అనంతరం ఊరి పొలిమేరల్లో విచక్షణారహితంగా దాడి చేశారు. మృగాల కంటే ఘోరంగా..నేరస్తులు ఎంతటి క్రూరత్వానికి ఒడిగట్టారంటే.. మల్లికార్జునను చితకబాది, సజీవంగా ఉండగానే ఒక కాలు నరికివేశారు. అంతటితో ఆగక పెద్ద బండరాళ్లతో తల, శరీరంపై కొట్టి ప్రాణాలు తీశారు. ఈ దారుణం మొత్తం గ్రామస్తులు చూస్తుండగానే జరగడం గమనార్హం. "చంపే సమయంలో మల్లికార్జున నిందితుల కాళ్లు పట్టుకుని ప్రాణభిక్ష పెట్టమని వేడుకున్నా.. ఆ మృగాలకు మనసు కరగలేదు" అని ప్రత్యక్ష సాక్షులు హనుమంతు మరియు గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. న్యాయం చేయాలని డిమాండ్ పట్టపగలు ఊరి సాక్షిగా హత్య చేసిన ఈ నిందితులకు చట్టం ప్రకారం అత్యున్నత శిక్ష పడాలని, అప్పుడే సమాజంలో ఇలాంటి దారుణాలు ఆగుతాయని బాధితురాలు భారతి మరియు గ్రామస్తులు ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు నిందితులపై కఠినమైన సెక్షన్లు నమోదు చేసి, కేసును త్వరితగతిన కొలిక్కి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా బసవేశ్వర జయంతి వేడుక నిర్వహించిన జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్





**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

12వ శతాబ్దపు గొప్ప సంఘ సంస్కర్త, తత్వవేత్త, లింగాయత ధర్మ స్థాపకుడు అయిన శ్రీ బసవేశ్వరుని జన్మదిన వేడుక నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిల్ షోరాణ్ ఐపీఎస్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం, మరియు సదాచారం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు బసవన్న, కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడుతూ మహోన్నత సందేశంతో సమాజానికి మార్గదర్శకత్వం వహించారని, లింగ వివక్షను తీవ్రంగా వ్యతిరేకించి, అందరికీ సమాన అవకాశాలు ఉన్న సమాజం కోసం కృషి చేశారు. బసవేశ్వరుడు సామాన్యులకు అర్థమయ్యే సరళమైన కన్నడ భాషలో 'వచనాలు' రాసి, సామాజిక చైతన్యం తెచ్చారు.ఆయన బోధనలు నేటికీ సమాజానికి ప్రేరణగా నిలుస్తున్నాయని అన్నారు. బసవేశ్వరుడి జీవితం మనకెన్నో విలువైన పాఠాలు నేర్పుతుందని, మనం బసవేశ్వరుడి ఆలోచనలను ఆచరణలో పెట్టాలని, కుల మత వర్గ బేధాలు లేకుండా ప్రతి మనిషిని సమానంగా చూడాలని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

# ప్యాపిలిలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు





**పల్లె వెలుగు -ప్యాపిలి**

తెలుగుజాతి ఆశాజ్యోతి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ప్యాపిలి పట్టణంలో అత్యంత వైభవంగా జరిగాయి. డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్యాపిలి మండల తెలుగుదేశంపార్టీ నాయకుల ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి,టి శ్రీనివాసులు,రాజా నారాయణ మూర్తి,సుదర్శన్, కొంగన పల్లె మధు,కుమ్మరి సుధాకర్,ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి దిశానిర్దేశంలో డోన్ నియోజకవర్గంతో పాటు ప్యాపిలి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధిని జోడు గుర్రాలుగా నడిపిస్తున్న చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ఎంతో అవసరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాంమోహన్, మధు,నాగేంద్ర,ధనం మధు,చల్లా వీరా,రమేష్,గోపాల్,నాగిరెడ్డి,ప్రతాప్ రెడ్డి,ఆదిరెడ్డి,పుల్లయ్య,పరమేష్,రామచంద్ర,రాముడు పాల్గొన్నారు.

# పెద్దకడబూరు పోలీసుల 'మెరుపు' ఆపరేషన్: అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- 15 తులాల బంగారం, 65 తులాల వెండి రికవరీ
- నిందితుల నుండి బజాజ్ పల్సర్ బైక్ స్వాధీనం
- ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో కేసు ఛేదింపు

**పల్లె వెలుగు కర్నూలు క్రైమ్**





పగలు కూలీలుగా నటిస్తూ.. రాత్రి వేళల్లో తాళం వేసిన ఇళ్లే లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు పెద్దకడబూరు పోలీసు లు. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు ఎన్. భార్గవి పర్యవేక్షణలో కోసిగి సిఐ బి.ఎ. మంజునాథ్, పెద్దకడ బూరు ఎస్ఐ ఇ. మారుతి బృందం సాంకేతిక ఆధారాలతో నిందితు లను పట్టుకొని భారీగా నగదు, నగలను స్వాధీనం చేసుకున్నారు. ఘటనల నేపథ్యం ఇదీ. గత నెల మార్చి 28న హనుమ పురం జగనన్న కాలనీకి చెందిన మోకాసి వీరేష్ ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలోని బంగారు, వెండి ఆభరణాలను దుండగులు ఎత్తుకెళ్లారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రత్యేక బృందా లుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. ఆదివారం (ఏప్రిల్ 19) సాయంత్రం హనుమపురం గ్రామ శివారులోని ఎస్.ఎం.ఎల్ డిగ్రీ కాలేజ్ సమీపం లో అనుమానాస్పదంగా తిరుగు తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసు లు అదుపులోకి తీసుకొని విచారిం చగా విస్తుపోయే నిజాలు వెలుగు లోకి వచ్చాయి. విలాసాల కోసం వరుస చోరీలు అరెస్ట్ అయిన నిందితులు కర్ణాటక రాష్ట్రం సిరుగుప్పకు చెందిన శ్రీకాంత (ఎ1), సింధనూరుకు చెందిన ఎ.జె. పవన్ కల్యాణ్ (ఎ2) గా గుర్తించారు. వీరిద్దరూ వరసకు బావబావమరుదులు. కూలీ పనులకు వెళ్లే వీరు.. పేకాట, మద్యం వంటి వ్యసనాలకు బానిసై అప్పులు పాలయ్యారు.సులభంగా డబ్బు సంపాదించేందుకు దొంగత నాలను వృత్తిగా మార్చుకున్నారు. 2025 జూలైలో చిన్నతుంబలం గ్రామంలోని బుడిజగ్గుల ఈరన్న ఇంట్లో చోరీ. 2026 జనవరిలో బోడబండ గ్రామంలో పెద్ద నర్సిరెడ్డి ఇంట్లో నగలు మాయం. 2026 మార్చిలో హనుమపురంలో వీరేష్ ఇంట్లో చోరీకి పాల్పడ్డారు.రికవరీ చేసిన సొత్తు వివరాలు: నిందితుల వద్ద నుండి సుమారు 15 తులాల బంగారు ఆభరణాలు, 65 తులాల వెండి ఆభరణాలు, మరియు దొంగతనాలకు వాడిన బజాజ్ పల్సర్ బైక్, ఇనుప రాడ్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తులో: బంగారు బిళ్ళల చైన్ (66 గ్రా), నెక్లెస్, టిక్కా, బ్రాస్లెట్, ఉంగరా లు, కమ్మలు.వెండి కడియాలు (20 తులాలు), తుమ్మకాయ గొలుసు లు, వెండి పట్టీలు ఉన్నాయి. పోలీసుల చాకచక్యం నిందితులు చోరీ చేసిన సొత్తును కర్నూలులో విక్రయించేందుకు పల్సర్ బైక్ పై వెళ్తుండగా పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. నిందితుడు శ్రీకాంతపై ఇప్పటికే కోసిగి, ఇస్వి, కౌతాళం మరియు కర్ణాటకలోని మన్వి, సింధనూరు స్టేషన్లలో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ మారుతి, హెడ్ కానిస్టేబుల్ రామయ్య, కానిస్టేబుళ్లు గంగన్న, మల్లికార్జున, జయరాముడులను ఉన్నతాధికారులు అభినందించారు.

# మాజీ భర్త షేరు బాషా వేధింపులు -రక్షణ కల్పించండి -బాధితురాలు సమీరా బేగం ఆవేదన

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**



తన ఆస్తిని కాజేయడమే కాకుండా, కన్న కొడుకు అని చూడకుండా రోడ్డుపైకి గెంటివేస్తూ ప్రాణహాని తలపెడుతున్న మాజీ భర్త షేరు బాషా నుంచి తనకు, తన పిల్లలకు రక్షణ కల్పించాలని బాధితురాలు సమీరా బేగం సోమవారం మహిళా సంఘాలతో కలిసి ఆందోళన చేపట్టారు. నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తనకు వివాహమై 20 ఏళ్లు పూర్తికాగా, గతంలోనే తన తల్లి బతికున్న సమయంలోనే మొదటి భర్తతో విడాకులయ్యాయి. ఆ తర్వాత తన తల్లి సమక్షంలోనే రెండో వివాహం చేసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. గతంలోనే తన తల్లి నుంచి సంక్రమించిన ఆస్తికి సంబంధించిన పంపిణీ జరిగిందని, ఇంటి పత్రాలు, పన్ను రసీదులు అన్నీ తన పేరు మీదనే ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. అయితే గత కొన్నేళ్లుగా తన మాజీ భర్త షేరు బాషా ఆ ఆస్తిపై కన్నేసి, దౌర్జన్యంగా తన డాక్యుమెంట్లను లాక్కున్నాడని బాధితురాలు కన్నీరు మున్నీరయ్యారు. అయ్యలూరుకు చెందిన తన మాజీ భర్త షేరు బాషా అత్త కొడుకు అలీ సహకారంతో మాజీ భర్త నిరంతరం దాడులకు తెగబడుతున్నాడని, ఇటీవల ఆపరేషన్ చేయించుకున్న తన 18 సంవత్సరాల కుమారుడిని, 12 సంవత్సరాల కూతురిని కనికరం లేకుండా ఇంటి నుంచి బయటకు గెంటివేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వివాదంపై ఇప్పటికే కోర్టును ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ కూడా తెచ్చుకున్నప్పటికీ, వారి వేధింపులు ఆగడం లేదని పేర్కొన్నారు. పోలీసుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతోనే తాను మహిళా సంఘాల అండతో రోడ్డుపైకి రావాల్సి వచ్చిందని ఆమె తెలిపారు. ఈ క్రమంలో తన ప్రాణాలకు, తన పిల్లల ప్రాణాలకు మాజీ భర్తతో పాటు అలీ వల్ల ముప్పు పొంచి ఉందని, తమకు ఏ క్షణంలోనైనా అపాయం కలగవచ్చని ఆమె భయాందోళన వ్యక్తం చేశారు. ఈ ఆందోళన నేపథ్యంలో ఘటనా స్థలానికి చేరుకున్న నంద్యాల వన్ టౌన్ పోలీసులు బాధితురాలిని, మరో వర్గాన్ని సముదాయించారు. ఇరు పక్షాల వాదనలు విన్న పోలీసులు, చట్టపరంగా పూర్తి విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రస్తుతానికి పరిస్థితి సద్దుమణిగింది. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి తన ఇంటిపై తనకు హక్కు కల్పించి, ప్రాణ రక్షణ కల్పించాలని సమీరా బేగం వేడుకుంటున్నారు.

# శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లాలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం. రామేశ్వరరావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులందరికీ శుభాకాంక్షలు. ఉన్నత విద్యలో బోధన మనకు బాగా అర్థం కావాలంటే కచ్చితంగా ప్రాథమిక విద్యలో పునాది సరిగ్గా ఉండవలెను. చదువుకున్న వారు ఎక్కడైనా గౌరవం పొందుతారు. సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకుంటారు మరియు ఆత్మవిశ్వాసంతో జీవిస్తారు. మనిషిని అత్యంత శక్తివంతమైన ఆయుధంగా మార్చేది ఒక విద్య మాత్రమే. విద్య జ్ఞానాన్ని, మంచి నడవడికను, వినయాన్ని ఇస్తుంది. చదువుకున్న వారు ఎక్కడైనా గౌరవం పొందుతారు అని విద్యార్థులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఏ.ఓ.శ్రీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులందరికీ నా శుభాకాంక్షలు. విద్య మనసులోని అజ్ఞానాన్ని పోగొట్టి, వివేకాన్ని పెంచుతుంది. ఇది మంచి చెడుల మధ్య తేడాను తెలియజేస్తుంది. చదువు అనేది ఉద్యోగ అవకాశాలను కల్పించి మనిషి ఆర్థికంగా స్థిరపడడానికి సహాయపడుతుంది. చదువుకునే వ్యక్తికి సమాజంలో ఎక్కడికి వెళ్ళినా మంచి గుర్తింపు లభిస్తుంది అని చెప్పారు. తర్వాత ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు గ్రాడ్యుయేషన్ డే గురించి మాట్లాడడం జరిగినది. గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, వేసిన డాన్స్ లు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులను అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

# అమ్మవారి సన్నిధిలో అక్షయ తృతీయ సందర్భంగా సహస్ర నామాలు

**దొర్నిపాడు ఏప్రిల్ 20 పల్లె వెలుగు న్యూస్**



మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో అక్షయ తృతీయ సందర్భంగా గ్రామంలో కొలువుదీరిన గణాది చౌడేశ్వరి దేవి అంకాలమ్మ దేవతల సన్నిధిలో పురోహితులు దోర్నాల శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో సహస్ర నామాలు ,కుంకుమార్చన పుష్పార్చన, కార్యక్రమాలను నిర్వహించారు, ఆయన మాట్లాడుతూ అక్షయ తృతీయను పురస్కరించుకొని గ్రామంలో ని శక్తులు కలిగిన దేవతల సన్నిధిలో సహస్రనామాలు, కుంకుమార్చన పుష్పార్చనలు చేయడం వలన గ్రామ అభివృద్ధి, దేశాభివృద్ధి ధర్మాభివృద్ధి ,కలిగి ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉంటారన్నారు అమ్మవార్ల కరుణా కటాక్షంతో సిరిసంపదలు కలిగి అష్ట ఐశ్వర్య ఆయురారోగ్యాలతో ఉండాలని కార్యక్రమాలను చేపట్టినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

# కుల గణనలో గంగపుత్రులను చేర్చాలి

**బెల్లంపల్లి, ఏప్రిల్ 20 : పల్లె వెలుగు న్యూస్**



కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని, వెంటనే చేర్చా లని కోరుతూ సోమవారం పట్టణ గంగపుత్ర సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు.కుల గణన జాబితాలో గంగపుత్ర సంఘం పేరు లేకపోవడం దారుణమని, వెంటనే చేర్చా లని కోరుతూ సోమవారం పట్టణ గంగపుత్ర సంఘం నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వంగల చక్రపాణి, కార్యదర్శి దామెర విజయ్, మాజీ అధ్యక్షుడు పోతరాజు లు మాట్లాడుతూ బీసీ ఏ జాబితాలో తమ సంఘం మొదటి సీరియల్ నెంబర్లో అధికారి కంగా ఉన్నప్పటికీ కుల గణనలో లేకపోవడం సరైంది కాదన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉండే అగ్ని కుల క్షత్రియ అనే జాబితాలో గంగపుత్రులను చేర్చారని అసహనం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్, ఫిషరీస్ కోఆపరేటివ్ చైర్మన్ సాయి కుమార్‌లు స్పందించి తమ సంఘాన్ని కుల గణన జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలన్నారు.

## దుర్గాబోగేశ్వరస్వామివారికి నాగాభరణం మరియు అమ్మవారికీ ముఖకవచం భక్తులు సమర్పణ






**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం దుర్గ భోగేశ్వర స్వామి ఆలయానికి నాగాభరణం 1. కిలో 223.00 గ్రాముల (నాలుగు లక్షల నలభైవేల రూపాయలవిలువగల )పల్నాడు జిల్లా వినుకొండ మండలం చీకటిగలపాలెం వాస్తవ్యులు బొబ్బా బ్రహ్మారెడ్డి.బాలాకుమారి దంపతులు..& 0.463-200 గ్రాముల (సుమారు లక్షాముప్పై వేల విలువగల )అమ్మవారి ముఖాకవచం నంద్యాల కు చెందిన అట్రావణం రాజారావు.వసంతసుందరమ్మా దంపతులు దేవస్థానానికి బహుకరించారు. కొలిచేవారికి కొంగుబంగారంలో నమ్మకమైన దేవుడిగా గుర్తింపు పొందిన శ్రీ దుర్గ భోగేశ్వర స్వామి వారికి ఈ కానుకలను భక్తులు స్వామివారికి అందజేశారు. అనంతరం ఆలయ సిబ్బంది వారికి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ జూా ఈవో చంద్రశేఖర్ రెడ్డి ఛైర్మెన్ కందిశీను. ఆలయ ధర్మకర్తల మండలి.అర్చకులు &సిబ్బంది పాల్గొన్నారు. సర్వేజనా సుఖినోభవంతు ఓం శ్రీ దుర్గ భోగేశ్వరాయ నమః.

## బుక్కాపురంలో వైభవంగా బొడ్రాళ్ల ప్రతిష్ఠాపన




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో బొడ్రాళ్ళ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. సోమవారం ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవాచనం తదితర శాస్త్రోక్త కార్యక్రమాలు పూర్తి చేశారు. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కుల పెద్దలతో పాటు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## అమ్మవారికి నూతన మౌక్తిక కవచములు సమర్పణ




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 20 (పల్లె వెలుగు):**

నంద్యాల కోదండ రామాలయం లో పిడతల చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీ భగవత్ సేవా సమాజ్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి, మరియూ శ్రీ విశాలాక్షి అమ్మవారికి నూతన మౌక్తిక కవచములు సమర్పించారు..ఈ సందర్భంగా శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం మరియూ నూతన కవచములకు విశేష పూజలు గావించి అలంకరించడం జరిగింది.

## దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**పల్లె వెలుగు, ఏప్రిల్ 20**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తు లను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అనంతరం అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

# తిరునాళ్లకు సిద్ధం చేస్తున్న తేరుబండి రథచక్రాలు

**దొర్నిపాడు ఏప్రిల్ 20 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు గ్రామంలో కొలువై కొలిచేవారికి కొంగుబంగారంగా బాసిల్లుతున్న గణాది చౌడేశ్వరి దేవి జ్యోతి, మహంకాళి అంకాలమ్మ దేవి, గంగాభవాని దేవి తిరుణాల ఉత్సవాలకు గ్రామ ప్రజలు, పెద్దలు సిద్ధం చేస్తున్న తేరుబండి రథచక్రాలు 13 సంవత్సరాల తర్వాత జరిగే అమ్మవార్ల తిరుణాల సందర్భంగా మూడు విభాగాలకు చెందిన ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడుపోటీలలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఎద్దు లుపాల్గొనవచ్చని గ్రామ పెద్దలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5, 6, 7 తేదీలలో తిరునాళ్ల ఉత్సవాల సందర్భంగా 5వ తేదీ సీనియర్ విభాగము ఆరవ తేదీ ఆరు బండ్ల విభాగము 7న పాల పండ్ల విభాగంలకు చెందిన బండలాగుడు పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు



తెలిపారు మొదటి విభాగానికి చెందిన విజేతలకు ఆరు బహుమతులు 3,20,000 ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దంపతులు తమ్ముడు భూమా విఖ్యాత్ రెడ్డి చేతులమీదుగా అందజేస్తారని వారు తెలిపారు, అదే విధంగా రెండో విభాగానికి చెందినఎనిమిది బహుమతులు కలిపి లక్ష 70,000 మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాద్ రెడ్డిలు అందజేస్తారన్నారు ,మూడో విభాగానికి చెందిన 8 బహుమతులను లక్ష యాభై



ఐదు వేల రూపాయల నగదును మాజీ ఎంపీ పోచబ్రహ్మానందరెడ్డి పోచ రాధాకృష్ణారెడ్డి ,పోచ జనార్ధన్ రెడ్డిలు అందజేస్తారని వారు తెలిపారు ఈ పోటీల్లో పాల్గొన్నవారు కింది సెల్ నెంబర్ ను సంప్రదించవలసిన కోరుచున్నాముఅన్నారు 9951186229, 9052714600 ,9848173645, 9951750982 నెంబర్లను సంప్రదించ వలెను

# నంద్యాలలో ఘనంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 76 వ జన్మదిన వేడుకలు

**76 కేజీల భారీ కేక్ కట్ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలతో సందడి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 76 వ పుట్టినరోజు వేడుకలు నంద్యాల పట్టణంలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సంబరాల్లో రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు, తులసి రెడ్డి, జిల్లెల్ల శ్రీరాములు, యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ బాబాన్ ముఖ్య అతిథిలుగా పాల్గొని, పార్టీ శ్రేణుల మధ్య 76 కేజీల భారీ కేక్ కట్ చేశారు. యువత, పార్టీ కార్యకర్తల ఉత్సాహం మధ్య రక్తదాన శిబిరాన్ని మంత్రి ఫరూక్ ప్రారంభించారు. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బెడ్ ను పంపిణీ చేసి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలకు, అభిమానులకు



మధ్యాహ్నం భారీ విందు ఏర్పాటు చేయగా, పేదల కోసం ప్రత్యేకంగా నంద్యాల ప్రభుత్వ ఆస్పటల్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు గారు నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మసీదులు, చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ అపర చాణక్యుడు, విజన్ ఉన్న నాయకుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 76వ వసంతంలోకి అడుగుపెట్టడం మనందరికీ గర్వకారణం అన్నారు . ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ధ్యేయంగా ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని . సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ



చేయడంలోనూ, రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడంలోనూ ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. ముస్లిం మైనార్టీల అభివృద్ధికి చంద్రబాబు గారు ఎల్లప్పుడూ పెద్దపీట వేశారని . ఆయన నాయకత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని . పార్టీ కార్యకర్తలే చంద్రబాబు గారికి కొండంత అండ అన్నారు . ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 106 ఫిర్యాదులు



**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిధిలో న్యాయం చేస్తాం.**

**జిల్లా ఎస్పీ సునీల్ షొరాణ్ ఐపీఎస్.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ( 20-04-2026) నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఫిర్యాదిదారుల నుంచి 106 ఫిర్యాదులను స్వీకరించారు.

ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గారు స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా



చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులలో కొన్ని.... 1).నంద్యాల కు చెందిన భవనాసి సత్యం మా గూడెంనకు వచ్చి 60 నెలలు డబ్బులు కడితే నంద్యాలలో మీకు ఫ్లాట్స్ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానని నమ్మించి మొత్తం డబ్బులు కట్టిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయకుండా బెదిరిస్తున్నాడని నాకు న్యాయం చేయండని శిరివెళ్ల మండలం పచ్చర్ల గూడెం కు చెందిన జమ్మన్న జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 2).బేతంచెర్ల మండలం కొలుములపల్లి గ్రామంలో నాకు వారసత్వపు నుంచి సంక్రమించిన పొలంనకు వెళ్లకుండా కొంతమంది వ్యక్తులు రస్తా పూడ్చి అడ్డంకులు కలగజేస్తున్నాడని నాకు న్యాయం చేయండని కొలుములపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు. 3).నంద్యాల పట్టణం నూనెపల్లె గ్రామంలోని నా ఆస్తి విషయంలో నన్ను మోసం చేసిన శివనాగిరెడ్డి, గోపాల్, క్రాంతి కుమార్ లపై చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండని కోవెలకుంట్ల పట్టణం గాంధీనగర్ కు చెందిన వసుధరాణి జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేశారు.

# జొన్నల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి






**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామంలో గౌరవ పాణ్యం శాసన సభ్యురాలు శ్రీమతి గౌరు చరితా రెడ్డి వారిని మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి మరియు సుదర్శన్ రెడ్డి జయప్రకాష్ రెడ్డి అపూర్వ స్వాగతం పలికారు, అనంతరం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నెల వరకు నీరు అందించి రైతులను ఆదుకున్న ఎమ్మెల్యే గారికి రైతు సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇది రైతు ప్రభుత్వం రైతులు ఎప్పుడు కష్టాలు పడకుండా వంటలను సకాలంలో పండించి రైతులకు అనువైన మద్దతు ధర కల్పిస్తే రైతు బాగుంటాడు రైతు బాగుంటే దేశం బాగుంటుంది అనే భావనతో తీసుకపోతున్న ఎమ్మెల్యే చరిత రెడ్డి గారికి మండల రైతుల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. సహకార సంఘం అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ అనుభవజ్ఞులైన పరిపాలనలో అత్యంత పరిజ్ఞానవంతులైన మన చంద్రబాబు నాయుడు గారి అభివృద్ధి బాటలో తీసుకుపోతున్న ఈ ప్రభుత్వాన్ని కొన్ని దుష్ట శక్తులు ఓర్వలేక ప్రభుత్వంపై ఇటు రాజధానిపై విమర్శలను కురిపించడం మంచిది కాదు గతము కంటే ఇప్పుడు రాష్ట్రము ఎంతో బాగుందని ఆయన తెలియజేశారు. అనంతరము శ్రీమతి ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం జొన్నలకు క్వింటాకు రూ.3,699 మద్దతు ధర కల్పించి కొనుగోలు చేయడం వలన రైతుకు ఎంతో మేలుకారంగా ఉంటుంది బయట వ్యాపారులకు దళారులకు అమ్ముకుంటే వారు ఇచ్చే ధర కేవలం 1700/2000 రూపాయలు విధంగా అమ్ముకోవడం వలన రైతుకు కష్టపడి పండించిన పంటకు కనీసం దిగుబడి లేకుండా పోవడం వలన రైతు ఎంతో నష్టం వాటిల్లుతుందని మన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇది రైతు ప్రభుత్వం అనే ఆలోచనతో రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అని అంకితభావం పనిచేస్తున్న మన ముఖ్యమంత్రి గారికి ఇది ఒక ప్రత్యేక వరమని చెప్పుకోవచ్చు.ఒక ఎకరాకు సుమారు 20 క్వింటాల దిగుబడి ఆధారంగా గరిష్టంగా ఐదు ఎకరాల వరకు రైతుల నుంచి సివిల్ సప్లైస్ శాఖ , మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తుంది. జొన్న రైతులు ప్రతి ఒక్క చిన్న సన్న కారు రైతు అనే తేడా లేకుండా అందరి ధాన్యాన్ని జూన్ 30 తేదీ వరకు ప్రభుత్వానికి అమ్ముకునేందుకు అనుకూల సమయము చాలా ఉన్నది ఏ రైతు కూడా ఎక్కడ ఇబ్బంది పడకుండా వ్యవసాయ అధికారులు ప్రతినిత్యం రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉంటారు. రైతులు ఎవరు ఇబ్బంది పడవలసిన అవసరం లేదు. వారం పది రోజులలో పని రైతు ఖాతాలో ఆధార్ నంబర్కు అకౌంటు లింక్ అయినా ఖాతా నందు నగదు జమ కావడం జరుగుతుంది ప్రతి రైతు సేవ కేంద్రం వచ్చేటప్పుడు తమ మొబైల్ నెంబరు తెచ్చుకొని అధికారులు సంప్రదించి సలహాలు సందేహాలు ఏమైనా ఉంటే వారు తెలియజేస్తారని తెలపడం జరిగింది. గడివేముల మండలంలో 15,908 ఎకరాల్లో జొన్న పంట సాగు చేయడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ జొన్న పంట కొనుగోలులో హమాలీ చార్జీలుగా క్వింటాకు రూ.24.06 ప్రభుత్వం భరిస్తుంది. రైతులు ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని కోరుతున్నామనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దిలీప్ కుమార్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సహకారం సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి, స్టేట్ అగ్రికల్చర్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి,అనసూయమ్మ, సుదర్శన్ రెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, మూల పెద్దమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రమణారెడ్డి, సుభద్రమ్మ,షణ్ముఖ రెడ్డి, వలి, ఈశ్వర్ రెడ్డి,జనసేన నాయకులు కార్యకర్తలు, ,సివిల్ సప్లైస్ డిఎం అశ్వర్థ నాయక్, మార్క్ఫెడ్ ప్లాంట్ మేనేజర్ అనూష, మండల వ్యవసాయ అధికారి జి . కె. పవన్ కుమార్, తాసిల్దార్ వెంకటరమణ , వీూణూ ఎంపీడీవో వాసుదేవ గుప్తా , వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు మార్క్ ఫెడ్ సిబ్బంది మండల నాయకులు ప్రజాప్రతినిధులు, సుదర్శన్ రెడ్డి గారు, జయప్రకాశ్ రెడ్డి గారు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కర్నూలులో వైభవంగా శ్రీ లలితా సహస్రనామ పారాయణం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



కర్నూలు నగరంలోని శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అవధూత దత్త పీఠాధిపతి పరమపూజ్య శ్రీ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో, మాతృ మండలి సభ్యులు నిర్వహించిన శ్రీ లలితా సహస్రనామ పారాయణం అత్యంత వైభవంగా జరిగింది. భక్తిశ్రద్ధలతో పారాయణం:(స్థానిక శ్రీ జయలక్ష్మి మాత సమక్షంలో మాతృ మండలి సభ్యులందరూ కలిసి అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని పునీతం చేశారు. లోక కల్యాణం కోసం, భక్తుల సౌభాగ్యం కోసం నిర్వహించిన ఈ పారాయణంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో నామార్చన చేశారు. ప్రసాద వితరణ: కార్యక్రమం అనంతరం స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాతృ మండలి ప్రతినిధులు, దత్త భక్తులు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అక్షయ తృతీయ నాడు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మహానందిలో ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు




**మహానంది, పల్లె వెలుగు**

మహానందిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం కూటమి నేతల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడు కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకున్నారు. జై చంద్రబాబు నాయుడు అంటూ నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ.., రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు.ఆంధ్రప్రదేశ్ పురోగతికి చేసిన కృషిని గుర్తు చేశారు. దూరదృష్టి, పరిపాలనా నైపుణ్యం, సాంకేతికతకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి లక్షణాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉందంటే అది చంద్రబాబు పాలనే అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, మండల కన్వీనర్ కంచర్ల శివయ్య, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, నేతలు భాస్యం రాముడు గౌడ్, రవి స్వామి, పాశం శ్రీనివాసులు, రమాదేవి, క్రాంతి కుమార్ యాదవ్, ఉల్లి మధు, హరి ప్రసాద్ రెడ్డి,గంగిశెట్టి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# జగజ్యోతి బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ, శోభాయాత్రతో సందడి






**సమానత్వ సందేశంతో మహాస్వాముల పిలుపు**
**శోభాయాత్ర, అన్నదానంతో భక్తుల సందడి**
**బసవేశ్వర ఆశయాలే సమాజానికి దారి**
**ఐక్యత, సమానత్వంపై సందేశం**

**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 20**

ముగిసిన శ్రీ కలబురగి శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం. ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ మరి కొట్టురు దేశికేంద్ర మహా స్వాములు శ్రీధరగడ్డ,ప్రముఖ వీరశైవ సంఘం నాయకులు. జగజ్యోతి బసవేశ్వరుడు చూపిన మార్గం సమాజానికి ఆదర్శప్రాయమని శ్రీ మరి కొట్టురు దేశికేంద్ర మహాస్వాములు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో 893వ జగజ్యోతి బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా, కన్నుల పండుగగా నిర్వహించారు.(వేడుకలు సందర్భంగా ముందుగా శోభాయాత్రను ఎస్ఐ దిలీప్ కుమార్ పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. అనంతరం జగజ్యోతి బసవేశ్వరుడు మరియు కలబురగి శరణు బసవేశ్వర స్వామి చిత్రపటాలను గ్రామ పురవీధుల్లో మేళతాళాలు, డప్పు వాయిద్యాలు, భజనల మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించారు. తదుపరి స్థానిక తేరుబజార్లో నూతనంగా ఏర్పాటు చేసిన జగజ్యోతి బసవేశ్వర విగ్రహాన్ని శ్రీ మరి కొట్టురు దేశికేంద్ర మహాస్వాములు చేతుల మీదుగా ప్రతిష్ఠాపించారు. ఈ సందర్భంగా మహాస్వాములు మాట్లాడుతూ, బసవేశ్వరుడు సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని, ఆయన చూపిన మార్గంలో నడిచి సమాజంలో ఐక్యతను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. కులవ్యవస్థ, వర్ణభేదాలు, లింగ వివక్షలను వ్యతిరేకించిన మహానుభావుడిగా బసవేశ్వరుని సేవలను కొనియాడారు. అలాగే ఎల్లార్తి, సులువాయి తదితర సమీప గ్రామాల్లో కూడా బసవ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పురాణ ప్రవచన కార్యక్రమం ముగింపు బసవ జయంతిని పురస్కరించుకుని శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త రాజా పంపన్న గౌడ, భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివశంకర్ గౌడ ఆధ్వర్యంలో గత 21 రోజులుగా నిర్వహించిన కలబురగి శ్రీ శరణు బసవేశ్వర పురాణ ప్రవచన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. కార్యక్రమం ముగింపు సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ బంధువులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జనాభా గణన గృహగణన శిక్షణ కార్యక్రమం ముగింపు

**పల్లెవెలుగు బేతంచెర్ల , ప్రతి నిధి (ఏప్రిల్ 20)**



జనాభాగరణ 2007లో భాగంగా మూడవ దఫా జనాభా గణన గృహగణన శిక్షణ కార్యక్రమం సోమవారం ముగిసింది. కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ... సమర్థవంతమైన అభివృద్ధి కోసం గృహగణనతో కూడిన జన గణన చేయవలసిందిగా భారత ప్రభుత్వం నిర్ణయించింది. దీనికిగాను మాస్టర్ ట్రైనర్స్ గా గంగులు నాగరాజు, జనార్దన్ ఆచారి పాల్గొన్నారు. నగరంలో గృహాల సంఖ్య, గృహ నిర్మాణంలో ఉన్నటువంటి అనేక అంశాల పరిశీలన, నగర జీవనంలో నూతన విధాన నిర్మాణాల గణన ఇత్యాది విషయాలన్నీ కూడా ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు పర్యవేక్షించి హెచ్ ఎల్ ఓ యాప్ లో పదిల పరుస్తారు. దీనికిగాను మూడు రోజుల శిక్షణ అనంతరం ఈరోజు క్షేత్రస్థాయిలో ఎన్యూమరేటర్లు సూపర్వైజర్లు పరిశీలించి గృహకరణపై పూర్తి అవగాహనను పెంచుకున్నారు. అని నగర కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో తెలుగు లెక్చరర్ గుంపాల. నాగరాజు, వెటర్నరీ డాక్టర్ విజేయ్, అంగన్వాడి సూపర్వైజర్ రాధ ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సోమవారం నాడు ప్రజా సమస్యల పరిస్కారవేదిక

- వచ్చిన అర్జీలను వేగవంతం గా పరిస్కారం చేస్తాం తహసీల్దార్ నాగమణి

పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఏప్రిల్ 20)



ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచర్ల పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగమణి, ఎంపీడీవో ఫజల్ రహమాన్, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల, రైతుల నుండి వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటిని వేగవంతంగా పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో పరమేశ్వర రెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంఈఓ 2 అబ్రహం, ఈ ఓ ఆర్ డి మల్లికార్జున, ఏపీఎం మధు, ఏ పీ ఓ విజయ రాణి మరియు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు





మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ..సామాన్య రైతు కుటుంబంలో పుట్టి ఎన్నో వేల కుటుంబాల్లో వెలుగులు నింపిన చంద్రబాబు జీవితం అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ఆయన ఆశయ సాధనకు అందరం కలిసి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలి

నగరపాలక అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ

పిజిఆర్‌యస్‌కు 16 ఫిర్యాదుల వెల్లువ



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలను నిర్దేశిత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులు రాగా, వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్వో స్వర్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి

మహానంది, పల్లె వెలుగు



మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామానికి లక్ష్మీ (36) అనే గిరిజన మహిళ చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారని మహానంది ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన తెలిపిన వివరాల మేరకు.. లక్ష్మీ ఈనెల 2వ తేదీన కడుపు నొప్పిని భరించలేక క్రిమిసంహారక మందు తాగిందన్నారు. అయితే ఈ విషయాన్ని ఇంట్లో ఎవరికీ చెప్పలేదన్నారు. 9వ తేదీన ఇంట్లో అస్వస్థకు గురి కావడంతో నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కొరకు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ 19వ తేదీన రాత్రి మృతి చెందిందన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# నంద్యాలలో మహానంది బంగారు దుకాణంలో బి. ఐ.ఎస్ అధికారుల మెరుపు దాడులు







బంగార నగలపై హాల్ మార్క్‌హెచ్ యూ ఐడి లేని 3 కేజీల బంగారు ఆభరణాలు సీజ్.- తనికిలతో బంగారు దుకాణాలు మూసివేసి పరార్. -నంద్యాలలో బంగారు వ్యాపారం హల్మర్క్ లేని బంగారు విక్రయించి ప్రజలకు మోసం. -బంగారు వ్యాపారులు నకిలీ బంగారము విక్రయించి కోట్లు గడించారా.


పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలో బంగారు వ్యాపారుల మోసం ఒక్కసారిగా బట్టబయలు అయింది. పట్టణంలో పెద్ద,పెద్ద బంగారు వ్యాపారులు సైతం ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇన్నేళ్లు నకిలీ బంగారం విక్రయించినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బంగారు కొనుగోలు,అమ్మకాలు ప్రజలకు సరైన అవగాహన ఉండదు. బంగారు దుకాణం యజమానిపై నమ్మకంతో ప్రజలు బంగారు ఆభరణాలు కొనుగోలు చేస్తారు. బంగారు ఆభరణాలు కు వాడే బంగారు ఒరిజినల్ ఏదో,నకిలీ ఏదో ఎవరికి అర్థం కాదు. 24 క్యారెట్లు,22 క్యారెట్లు,18 క్యారెట్ల బంగారు అని వివిధ రకాల ధరలు వ్యాపారులు చెప్పినంత కొనుగోలు చేస్తారు. బంగారు దుకాణాల్లో కొన్నప్పుడు తరుగు ,కూలి,అదే వస్తువు అక్కడే అమ్మితే మళ్ళీ తరుగు ,కూలి తీసుకుంటారు. అడిగితే అంతే అనే సమాధానమే వస్తుంది. ఈ నేపథ్యంలోనే అక్షయ తృతీయ కు బంగారు కొనాలని వ్యాపారులు విపరీతమైన ప్రచారాలు చేస్తారు. అక్షయ తృతీయ రోజు బంగారు కనీసం ఒక గ్రాము కొన్నా మీ అదృష్టం వరిస్తుంది అని చెప్పడంతో ప్రతి ఏటా బంగారు ధరలు ఆకాశాన్ని అంటుతున్న మూఢ నమ్మకాలతో అప్పు చేసినా కొనుగోలు చేస్తారు. ప్రభుత్వం బంగారు వ్యాపారులపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో నంద్యాలలో మహానంది బంగారు దుకాణంలో బంగారు ఆభరణాలు హాల్ మార్క్,హెచ్,యూ, ఐడి మార్క్ లేకుండా విక్రయాలు సాగిస్తున్నారని విజయవాడలోని బి. ఐ.ఎస్ అధికారులకు పిర్యాదు అందింది.విజయవాడ నుంచి వచ్చిన బి. ఐ.ఎస్ అధికారులు నంద్యాల పట్టణం మెయిన్ బజారులోని మహానంది బంగారు దుకాణంలో తనికీలు నిర్వహించారు. అధికారుల తనికిల్లో చిన్న ,చిన్న బంగారు వస్తువులు ప్రభుత్వ నిబంధన లేకుండా విక్రయాలు సాగిస్తున్న 3 కేజీల బంగారు ఆభరణాలు అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం 2021 నుంచి బంగారు ఆభరణాలు నాణ్యతవి విక్రయించాలని ప్రతి బంగారు ఆభరణాలు హాల్ మార్క్,హెచ్.యూ.ఐడి విక్రయించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. నంద్యాలలో ప్రభుత్వ నిబంధనలు లేకుండా నకిలీ హాల్ మార్క్ తో విక్రయాలు సాగిస్తున్నారని సమాచారం మేరకు తనికీలు చేశామన్నారు. ప్రజలు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని,కొనుగోలు చేసిన వస్తువులు తప్పనిసరిగా చెక్ చేయించుకోవాలన్నారు. వ్యాపారులపై నమ్మకంతో కొనుగోలు చేస్తే మోసపోవడం మీ వంతు అవుతుందన్నారు. తనికీలు చేస్తుండడంతో నంద్యాల పట్టణంలోని అన్ని బంగారు దుకాణాలు మూసివేసి పరారయ్యారు. నిజంగా నంద్యాలలో ఒరిజినల్ బంగారు విక్రయిస్తుంటే ఎందుకు దుకాణాలు మూసి వెళ్లారు అని ప్రజలు చర్చించుకోవడం విశేషంగా ఆకట్టుకుంది. ఇన్నాళ్లు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసి మోసపోయామా అని చెప్పుకోవడం విశేషం.రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాలలో జరిగిన బంగారు దుకాణంలో బంగారు విక్రయాలకు ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయని ప్రజలకు తెలిసిపోయింది. ఒక్క నంద్యాలలో ఒక్క దుకాణంలో నీ దాదాపు 4.50 కోట్ల బంగారం సీజ్ చేశారంటే మిగతా బంగారు దుకాణాల్లో ఎన్ని కోట్ల బంగారు దొరుకుతుందో ఊహించుకుంటే కళ్ళు బైర్లు కమ్మడం ఖాయం.వాస్తవానికి బంగారు దుకాణం యజమానులు బంగారు ఎక్కడ కొంటారు,వారు ఎవరినుంచి కొంటారు,బిల్లు తో కొంటున్నారా,జీరో లో కొనుగోలు చేసి విక్రయాలు సాగిస్తున్నారా అనే విషయాలు అధికారులు ఎప్పుడైనా తనికీలు చేశారా ?. బంగారు దుకాణాలు తనికీలు చేయడం లేదంటే అధికారులకు భారీగా ముట్టుతున్నాయని అని అనుకోవాల్సిందే.అధికారులు ఇప్పటికైనా బంగారు దుకాణాలకు బంగారు ఎక్కడ నుంచి కొనుగోలు చేస్తున్నారు,బిల్లు లు ఉన్నాయా,అసలు ఒరిజినల్ బంగారమా,నకిలీ బంగారమా అని దర్యాప్తు చేస్తే ప్రభుత్వానికి ఆదాయం తో పాటు ప్రజలు మోసపోకుండా నాణ్యమైన బంగారు లభిస్తుంది. నంద్యాలలో తనికీలు జరుగుతుండడంతో జిల్లా వ్యాప్తంగా బంగారు వ్యాపారస్తుల్లో కలకలం మొదలైంది. మరో వైపు అధికారులు నిరంతరం తనికీలు భారీగా చేస్తామని చెప్పడంతో వ్యాపారుల్లో వణుకు మొదలైంది.

# రీ-ఓపెన్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి త్వరిత పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు







పీజీఆర్ఎస్ వేదికగా ప్రజా సమస్యల స్వీకరణ - 230 అర్జీలు నమోదు.

పెండింగ్ దరఖాస్తులపై వేగవంత చర్యలు తీసుకోవాలి.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి రీ-ఓపెన్ అయిన దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించి రీ-ఓపెన్ చేసిన దరఖాస్తులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యలపై సరైన ఎండార్స్‌మెంట్ ఇవ్వకపోతే ప్రభుత్వం దానిని తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ప్రతి దరఖాస్తును బాధ్యతాయుతంగా పరిశీలించి, సమగ్రంగా నివేదికలు సమర్పించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 5,283 దరఖాస్తులు రీ-ఓపెన్ చేయబడగా, వాటిలో 4,919 దరఖాస్తులు పరిష్కరించబడ్డాయని, ఇంకా 364 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విషయంలో సంబంధిత అర్జీదారులతో సంప్రదించి తక్షణమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 167 దరఖాస్తులు రీ-ఓపెన్ కాగా, వాటిలో 161 పరిష్కరించబడ్డాయన్నారు, ఇంకా 6 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అలాగే ఉప ముఖ్యమంత్రి కార్యాలయం పరిధిలో 26 దరఖాస్తులు రీ-ఓపెన్ కాగా, వాటిలో 25 పరిష్కరించబడి, 1 దరఖాస్తు పెండింగ్‌లో ఉందని తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 162 దరఖాస్తుల స్వీకరణ భూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశముందని పేర్కొన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 162 దరఖాస్తులు స్వీకరించగా, వాటిలో రెవెన్యూ మరియు గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 6, అడంగల్ సవరణలకు సంబంధించినవి 27, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఎ భూములకు సంబంధించినవి 28, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 25, రెవెన్యూ కోర్టు విచారణలు/ఆర్ఓఆర్‌కు సంబంధించినవి 22, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 51, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 3 దరఖాస్తులు ఉన్నాయని వివరించారు. పీజీఆర్ఎస్ ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలు 1) చాగలమర్రి మండలం ముత్యాలపాడు గ్రామానికి చెందిన ఉలవపల్లె సంజీవ రాయుడు, సర్వే నెంబర్ 416లో ఉన్న 0.75 సెంట్ల తన భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 2) నంద్యాల మండలం సంజామల గ్రామానికి చెందిన గుంతమల్ల శ్రీదేవి, తనకు కాళు -చేతులు సరిగా పనిచేయక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, వికలాంగుల పెన్షన్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 3) నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూరు గ్రామానికి చెందిన మల్ల నూరుద్దీన్, సర్వే నెంబర్ 150లోని 2.56 ఎకరాల భూమి తన పేరుపై ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారైనా అన్నదాత సుఖీభవ పథకం కింద ఆర్థిక సహాయం అందలేదని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. 4) నందికొట్కూరు మండలం కాకనూరు గ్రామానికి చెందిన పెరుమాళ్ల రాజు, సర్వే నెంబర్ 1150లోని 1.50 ఎకరాల భూమిని గత పది సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఆ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాసుబుక్కులు మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు.

# ఎమ్మెల్యే చరిత రెడ్డి టిడిపి నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలు




**గడివేముల పల్లె వెలుగు దిన పత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకల గూడూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి ,మండల అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వంగల శ్రీనివాస రెడ్డి,సీతారాం రెడ్డి ,సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి ,సోషల్ మీడియా ప్రతినిధి సుభద్రమ్మ, అనసూయమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్రికల్చర్ డైరెక్టర్ ఒడ్డు లక్ష్మీదేవి, అంగజాల కృష్ణ యాదవ్, శివారెడ్డి ఈశ్వర్ రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, రఫిక్, వలి ,టిడిపి కార్యకర్తలు , అజిమ్ భాష ,అభిమానుల మధ్య ఈరోజు రాష్ట్ర సుభిక్షంగా ఉందంటే అది కేవలం మన నారా చంద్రబాబు నాయుడు గారి పరిపాలన విధంగా అభివృద్ధిలోనూ అన్నింటికీ సమానంగా రాష్ట్ర అభివృద్ధి బాటలో జరిపించే నాయకుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జన్మదిన వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు, పేదవారికి అన్న క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే నాణ్యమైన రుచికరమైన భోజనం అందించడం పేదలకు ఇది ఒక సువర్ణ అవకాశం లాంటిది, ఇది భోజనం చేయాలంటే వంద రూపాయలు ఏందీ భోజనం చేయడం చాలా కష్టం అలాంటిది రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ ద్వారా అందించిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఈ సందర్భంగా అభిమానుల మండల నాయకుల కార్యకర్తల మధ్య జై చంద్రబాబు నాయుడు అంటూ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నాను. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా నిఘా కమిటీ సభ్యుడిగా ఎంపికైన రాజేంద్ర ప్రసాద్‌కు ఘన సన్మానం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**




మాన్యువల్ స్కావెంజర్ల ఉపాధి నిషేధం మరియు పునరావాస చట్టం అమలు కోసం జిల్లా నిఘా కమిటీ (డిస్ట్రిక్ట్ విజిలెన్స్ కమిటీ) సభ్యుడిగా నియమితులైన రేపల్లె రాజేంద్ర ప్రసాద్‌ను సోమవారం కర్నూలులోని కృష్ణానగర్‌లో ఘనంగా సన్మానించారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు (ఈసీ మెంబర్) కె. రవితేజ ఆధ్వర్యంలో రామ్మోహన్ రెడ్డి కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: రాజేంద్ర ప్రసాద్ ఈ సందర్భంగా సన్మాన గ్రహీత రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా నిఘా కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి వారికి కృతజ్ఞతలు తెలిపారు. చట్టం ప్రకారం మాన్యువల్ స్కావెంజింగ్‌ను జిల్లాలో పూర్తిగా నిర్మూలించేందుకు, పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా డ్రైనేజీలు, సెప్టిక్ ట్యాంకుల శుభ్రతలో యంత్రీకరణను ప్రోత్సహిస్తూ, కార్మికులకు ప్రభుత్వం అందించే పునరావాస పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. అభినందనల వెల్లువ బిజెపి నేతలు రవితేజ మరియు జిల్లా సెక్రెటరీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్ర ప్రసాద్ వంటి సేవా దృక్పథం కలిగిన వ్యక్తికి ఈ పదవి దక్కడం సంతోషకరమని, వారు బాధితులకు న్యాయం చేయడంలో చురుకైన పాత్ర పోషిస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: ఈ సన్మాన కార్యక్రమంలో కల్లూరు మండలం వైస్ ప్రెసిడెంట్ నాగేంద్రుడు, జనరల్ సెక్రెటరీ రవి, సెక్రెటరీ శివలింగం, నాయకులు మల్లికార్జున, శ్యామ్, సురేంద్ర కుమార్, నారాయణ తదితరులు పాల్గొని రాజేంద్ర ప్రసాద్‌ను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# అలా విమర్శించే వారిని వదలకండి :

# చంద్రబాబుకు బండ్ల సూచన

**హైదరాబాద్ కేబీఆర్ , పల్లె వెలుగు ఏప్రిల్ 20**



హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో జరిగిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలో బండ్ల గణేష్ మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడుకు చెందిన ఓ ఆసక్తికర విషయాన్ని బండ్ల గణేష్ పంచుకున్నారు. హైదరాబాద్‌లోని కేబీఆర్ పార్క్‌లో జరిగిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలో బండ్ల గణేష్ మాట్లాడిన మాటలు వైరల్ అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడుకు చెందిన ఓ ఆసక్తికర విషయాన్ని బండ్ల గణేష్ పంచుకున్నారు. అలాగే, చంద్రబాబును విమర్శించే వారిపై కూడా బండ్ల ఫైర్ అయ్యారు. ఈ కార్యక్రమంలో బండ్ల గణేష్ మాట్లాడుతూ.. "మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు చంద్రబాబు నాయుడు సింగపూర్ వెళ్లినప్పుడు జరిగిన సంఘటన ఇది. అక్కడ రాత్రి 10 గంటలకి స్టాఫ్‌ని అందరినీ పంపించేశారట. అందరూ వెళ్ళిపోండి రేపు మార్నింగ్ 6 గంటలకి రండి అని అన్నారట. తన పక్కనే ఉన్న ఒక మిత్రుడితో.. 'నేను స్నానం చేసి వస్తాను, నువ్వు రెడీగా ఉండు బయటికి వెళ్దాం' అన్నారట. ఈ విషయం ఎవరికీ చెప్పవద్దు అని అన్నారట. ఆయన పక్కనే ఉన్న వ్యక్తికి.. 'ఎక్కడికి తీసుకెళ్లమంటారో, ఏ పబ్ కి తీసుకెళ్లమంటారో, ఏ కార్యక్రమానికి తీసుకెళ్లమంటారో?' అని ఒకటే ఆలోచనలు. నీట్‌గా తయారై వచ్చి, కారు ఎక్కు అన్నారట. 'సార్ పబ్‌కి వెళ్లనీయమంటారా?' అని ఆ వ్యక్తి అడిగితే.. 'మీ ఊర్లో చెత్త ఎత్తే విధానం చూపించు. చెత్తను సింగపూర్‌లో ఏ విధంగా క్లీన్ చేస్తారో చూపించు. సింగపూర్‌లో డంపింగ్ యార్డ్ ఎక్కడ ఉంటుందో చూపించు.. సింగపూర్‌లో లేబర్ ఎట్లా క్లీన్ చేస్తారో చూపించు'.. అన్నారట. తెల్లవారుజాము నాలుగు గంటల వరకు ఆయన అలా చెబుతూ సింగపూర్ మొత్తం చూసుకొని.. 'ఇట్లా మా హైదరాబాద్ తయారు చేయాలయ్య. ఇట్లా చేస్తాను' అని వచ్చి పడుకున్నారట. ఆ రోజు ఆయన భవిష్యత్తు గురించి అంతగా ఆలోచించిన గొప్ప వ్యక్తి చంద్రబాబు. ఏరోజు కుటుంబం కోసం ఆలోచించలేదు, ఏరోజు తన స్వార్థం కోసం ఆలోచించలేదు, ఏరోజు ఆయన కుటుంబం, బావ బావమరిదిల భవిష్యత్ అని ఆలోచించలేదు. తెలుగు ప్రజలకి భవిష్యత్ ఇద్దాం, తెలుగు వాడిని ఎక్కడో పెడదాం, తెలుగు వాడిని ప్రపంచాన్ని శాసించే విధంగా, తెలుగు యువతని తయారు చేద్దాం. తెలుగు వాడు ఎవరిమీద ఆధారపడకూడదు. ఒకప్పుడు దివిసీమ తుఫాను వస్తే, ఆ రోజు వ్యవసాయం చేసుకునే కుటుంబంలో.. ఎట్లా బతకాలి? ఆ బిడ్డల్ని ఏం చేయాలి? అని బాధపడే తల్లిదండ్రులు ఎంతోమంది ఉండేవారు. వాళ్లందరికీ భగవంతుడి రూపంలో చంద్రబాబు నాయుడు వచ్చి, ఐటీ రంగాన్ని తీసుకొచ్చి, చదువుకొని ఈ రోజు ఒక్కొక్కరు లక్షలు, కోట్లు సంపాదిస్తూ బ్రహ్మాండంగా బతికేలా చేశారంటే.. అది చంద్రన్న దయ కాదా! మనస్ఫూర్తిగా ఆలోచించండి. ఈ మధ్య ప్రతి ఒక్కరూ విమర్శలు చేయడం నేర్చుకున్నారు. ఒక మంచి వ్యక్తిని విమర్శించడం చాలా ఈజీ. ఒక మంచి వ్యక్తిని, పోనీలే అనే మంచి వ్యక్తిని.. ఎలా పడితే అలా విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు నేను చెప్పేది ఒక్కటే.. 'సార్ మీ బర్త్ డే రోజు అడుగుతున్నా, అన్యాయంగా మిమ్మల్ని విమర్శించేవాళ్లను ఊరుకోవద్దు సార్.. మిమ్మల్ని విమర్శిస్తుంటే మేము తట్టుకోలేకపోతున్నాం సార్'. సోషల్ మీడియా ఉంది కదా అని.. 'ఆయనేం చేస్తున్నారు?' అని బాగా విమర్శిస్తున్నారు. అలాంటి వారందరినీ అడుగుతున్నా.. నువ్వు ఒక పదిమందికి సహాయం చెయ్, నువ్వు పదిమందికి భవిష్యత్తు ఇవ్వు, పదిమందికి జీవితాన్ని, పదిమందికి పది కంపెనీలు తీసుకురా? అని అడుగుతున్నా. ఎన్నెన్నో కంపెనీలు తీసుకొచ్చి, ఎందరికోసమో రాత్రి, పగలు తిరిగి, చలిలో కూడా షర్టు వేసుకొని మామూలు కుర్రాళ్లలా నడుచుకుంటూ పోతున్న చంద్రబాబు నాయుడుని విమర్శించడానికి మీకు నోరు ఎలా వస్తుంది? అని అడగాలనిపిస్తోంది. ఒక పని చేసేవాడిని ప్రోత్సహించండి. ఇదే కేబీఆర్ పార్క్ ముందు చంద్రబాబు 100వ పుట్టినరోజు ఆయన సమక్షంలో ఘనంగా చేసుకునే రోజు వస్తది.. వస్తుందంతే. రాబోయే 25 ఏళ్ల పాటు అమరావతిని అద్భుతంగా చేసి, తెలుగు ప్రజలకు మంచి భవిష్యత్తుని కల్పించి, తెలుగు వాళ్ళందరూ ప్రపంచంలో మేమున్నాం, 'వి ఆర్ తెలుగు పీపుల్' అని గర్వంగా చెప్పుకునే స్థాయికి తీసుకెళ్లే సమర్థత గల నాయకులు చంద్రబాబు నాయుడు. ఈరోజు మంత్రులు, ముఖ్యమంత్రులు ఎంతోమందిని తయారు చేసిన ఫ్యాక్టరీ చంద్రబాబు ఫ్యాక్టరీ" అని తనదైన తరహాలో స్పీచ్ ఇచ్చారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు

**కోసిగి, ఏప్రిల్ - 20 (పల్లెవెలుగు):**




పట్టణంలో దేశం మెచ్చిన నాయకుడు, ప్రజల మనిషి, తెలుగు ప్రజల శ్రేయోభిలాషి, నవ్యాంధ్ర రూపకర్త, అమరావతి సృష్టికర్త, సంక్షోభాలను అవకాశాలుగా మార్చుకునే ధీరుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ 76వ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మౌంటెన్ కార్మెల్ నుండి రేణుక ఎల్లమ్మ గుడి వరకు సుమారు 500 బైకులతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన మన మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ కోసిగి రేణుక ఎల్లమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి కోసిగిలోని అన్నా కాంటీన్‌ను సందర్శించి పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు. నారా భువనేశ్వరమ్మ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్నా కాంటీన్లలో నిర్వహించిన ఉచిత అన్నదానం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు

**కర్నూలు నగరపాలక డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి**




**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

సమాజంలో కుల, వర్ణ, లింగ వివక్షతను వ్యతిరేకించిన అభ్యుదయవాది మహాత్మా బసవేశ్వరుడు అని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. మహాత్మా శ్రీ బసవేశ్వర జయంతిని పురస్కరించుకొని నగరపాలక కార్యాలయంలో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ.. కర్నూలు నగరంలో మహాత్మా బసవేశ్వరుని పేరుతో ఒక సర్కిల్ ఏర్పాటు చేయడం హర్షిందగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి**




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 20**



ఎమ్మిగనూరు నియోజకవర్గంలో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణంలోని ఆర్ & బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో జరిగింది. కేక్ కటింగ్, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించడంతో పాటు అన్న క్యాంటీన్‌ను సందర్శించి, భోజనం వడ్డించి, ఈ సందర్భంగా నారా భువనేశ్వరి చేసిన రూ 76 లక్షల విరాళం గురించి వివరించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేసి, 8వ వార్డులో ఏర్పాటు చేసిన త్రాగునీటి చెలివేంద్రని ప్రారంభించారు.ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ , రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ ఛైర్మన్, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, ఏఎంసీ ఛైర్మన్, పీఏసీఎస్ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు, తెలుగు మహిళలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com